సాక్షి 24|7

వరంగల్ అర్బన్

ఆదివారం 27-8-2017



సై అంటే సై

- 11లో▸

- రసాభాసగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల ఘర్షణ
- ఇరువర్గాలను బుజ్జగించిన పోలీసులు
- అధికారుల తీరుపై విమర్శల వెల్లువ



తమ అభిప్రాయాన్ని తెలిపేందుకు పిలువలేదని కలెక్టర్‌ను నిలదీస్తున్న రైతులు

మట్టి గణపతికి జై..

- ఫొటోలు 8,9లో▸

నిఘా నీడలో..





'ఏనుమాముల' మార్కెట్‌లో మరింత భద్రత

- ఇప్పటికే 23 సీసీ కెమెరాల ఏర్పాటు
- తాజాగా మరో 20.. పండ్ల మార్కెట్‌లో సైతం 20
- అన్ని యార్డులు, బహిరంగ ప్రదేశాల్లో అమరిక
- క్రయవిక్రయాల సీజన్‌లోపు అందుబాటులోకి..
- గొడవలు, అల్లర్ల నేపథ్యంలో అధికారుల నిర్ణయం

వరంగల్ సిటీ: ఏనుమాములలోని వరంగల్ వ్యవసాయ మార్కెట్ భద్రతపై అధికార యంత్రాంగం నజర్ వేసింది. భద్రతకు పెద్దపీట వేస్తూ.. నిఘా పెంచేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్కెట్‌లో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత క్రయ విక్రయాల సీజన్ ప్రారంభంలోపు నిఘా పెంచేలా

- మిగతా 2లో▸

వరంగల్ అర్బన్
ఆదివారం | ఆగస్టు | 27 | 2017
సాక్షి

'తాళ్ల పద్మావతి'లో జాబ్‌మేళా



మాట్లాడుతున్న టైకీ ఇన్నోవేషన్ సంస్థ బాధ్యుడు రవీందర్

కరీమాబాద్: నగరంలోని ఉర్సు తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ కోర్సు పూర్తి చేసిన వారికి శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేరకు బయోక్విస్ట్ కంపనీలో మెడికల్ రైటింగ్ ఉద్యోగాల కోసం టైకీ ఇన్నోవేషన్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేషం మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టైకీ ప్రతినిధులు ఆడెపు రమేష్, చిరంజీవి, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులకు రూ. 3 లక్షల నుంచి రూ. 3.5 లక్షల వరకు అన్యువల్ ప్యాకేజీ ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ జె.వెంకటేశ్వర్‌రావు, కళాశాల డైరెక్టర్లు తాళ్ల వరుణ్, ప్రొఫెసర్లు సుభద్రి, బేతి శ్రీనివాస్, పుష్పి, కల్పనాస్వేయిన్, నాగిరెడ్డి, చంద్రశేఖర్, ఏఓ మధుసూదన్ పాల్గొన్నారు.

రేపటి నుంచి వాగ్దేవిలో జాతీయ సదస్సు

న్యూశాయంపేట: కల్వా ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ నెల 28, 29 తేదీల్లో ఖిలావరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'నాన్ డిస్ట్రిక్టివ్ మెథడ్స్ ఆన్ కంప్లయిన్స్ అండ్ వెల్డింగ్స్' అనే అంశంపై మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని ఇంజనీరింగ్ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మడికొండ: దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీలో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ జయశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించనున్న శిక్షణకు వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన ఎస్సీ కులాలకు చెందిన యువతులు, మహిళలకు మాత్రమే మూడు నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు ఉండి కనీస విద్యార్హత 5 వ తరగతి ఉత్తీర్ణత అయిన మహిళలకు అవకాశం ఉందన్నారు. కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి ఆదాయం రూ. 2 లక్షలకు మించరాదన్నారు.శిక్షణ పూర్తైన అనంతరం కుట్టు మిషన్లు సైతం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7660022525, 7660022526లో సంప్రదించవచ్చునని తెలిపారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కరీమాబాద్: ఈ నెల 28న బెంగళూరులో నిర్వహించనున్న దక్షిణ భారత ఆరె కటిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా ఆరె కటిక సంఘం కోకన్వీనర్ గోగికార్ రవీందర్ కోరారు. ఈ మేరకు శనివారం కరీమాబాద్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కటికలు విధిగా సమ్మేళనానికి హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో కమలాకర్ క్రాంతి, శివాజీ, కిరణ్, క్రాంతికుమార్, రమేష్, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం వచ్చి వృద్ధురాలి మృతి


చనిపోయిన కనకమ్మ

గోవిందరావుపేట: పింఛన్ కోసం వచ్చి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన జలిగం కనకమ్మ(87)కు ఎవరూ లేరు. ప్రతి నెలా ప్రభుత్వం అందించే పింఛన్‌తోనే కాలం వెళ్లదీసేది. ఈ క్రమంలో పోస్టాఫీసు ఉద్యోగుల సమ్మె కారణంగా ఆలస్యంగా రెండు రోజుల నుంచి పింఛన్లను అందిస్తున్నారు. దీంతో ఆమె చల్వాయిలో ఉన్న పోస్టాఫీస్‌కు పింఛన్ కోసం వచ్చింది. క్యూ పద్ధతిలో రెండు గంటల నిరీక్షణ అనంతరం డబ్బులు తీసుకుని ఇంటికి బయలుదేరింది. నాలుగు అడుగులు వేయగా కుప్పకూలిపోయింది. గమనించిన స్థానికులు ఆమెను పరిశీలించి వైద్యసిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడికి వచ్చి పరిశీలించి ఆమె చనిపోయినట్లు నిర్ధారించారు. కనకమ్మ కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నట్లు స్థానికులు తెలిపారు.

హామీల విఫలంపై ఉద్యమాలు

- మంత్రి హరీష్‌వి బూటకపు మాటలు
- గవర్నర్‌కు భజనశాఖ మంత్రి పదవి ఇవ్వాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ గౌడ్


మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం (పక్కన) మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి(హుస్నాబాద్): సీఎం పదవీ చేపట్టాక కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని...ఇక ఆయన అల్లుడు హరీష్‌రావు ప్రాజెక్టుల విషయంపై భూటకపు మాటలు మాట్లాడుతూ ప్రజలను, రైతులను అయోమయానికి గురిచేస్తున్నాడని మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్ విరుచుకపడ్డాడు. వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డితో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టిన సీఎం కేసీఆర్‌కు ఓ బోగస్ సంస్థ ఉత్తమ రైతు అవార్డుకు ఎంపిక చేయడం సిగ్గుచేటన్నారు.

ఆర్బాటం, అట్టహాసం, అబద్దాలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేరాఫ్‌గా మారిందని పొన్నం విమర్శించారు. ప్రజా సమస్యలపై నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన రాజ్‌భవన్ నిద్రపోతుందన్నారు. రాష్ట్ర గవర్నర్ నరసింహన్ తన పదవిని మరిచిపోయి అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్‌లను కలిపేందుకు ఇద్దరికి భజన చేస్తూ కాలాన్ని గడుపుతున్నాడన్నారు. గవర్నర్‌కు భజనశాఖ మంత్రి ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం బ్యారేజీని ఏడాదిలోగా నిర్మిస్తామని చెప్పిన హరీష్‌రావు ఏడాది గడిచాక ప్రజాభిప్రాయ సేకరణ పనిలో పడడం అవివేకమన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నారని దొంగ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. కేసీఆర్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఆయన ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన వివరించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- ఒకటో తేదీ నుంచి విమోచన యాత్ర
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి

కాజీపేట అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ హంటర్‌రోడ్డులోని వేదా బ్యాంకెట్ హాల్‌లో బీజేపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు రావు పద్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారని, ఇప్పుడు దాని ప్రస్తావన తీసుకురాకపోవడం దారుణమన్నారు. కేసీఆర్ వైఖరిని ఎండగట్టేందుకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ విమోచన యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న వరంగల్ అర్బన్ జిల్లా నుంచి రూరల్ జిల్లాలోని పరకాల అమరధామం, మహబూబాబాద్ జిల్లా మీదుగా యాత్ర కొనసాగనుందన్నారు. అనంతరం రావు పద్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 2న విమోచన యాత్రకు స్వాగతం పలికేందుకు కాజీపేట మండలం రాంపూర్ గ్రామం నుంచి భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మందాడి సత్యనారాయణరెడ్డి, ప్రొఫెసర్ వెంకటనారాయణ, వంగాల సమ్మిరెడ్డి, యాదగిరి, రావుల కిషన్, చింతకుల సునీల్, వినోద్, కొత్త రవి, సదానందం, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో..

▶మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకుంటోంది. మార్కెట్‌లో ఇప్పటికే 23 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా.. నగర పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల ప్రకారం మరో 20 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అదేవిధంగా.. పండ్లు, కూరగాయల మార్కెట్‌లో సైతం మరో 20 వరకు కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. త్వరలో అధునాతన సీసీ కెమెరాలు తెప్పిస్తున్నామని.. వాటిని అన్ని యార్డులు, బహిరంగ ప్రదేశాల్లో అమర్చనున్నట్లు మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ సైతం ధ్రువీకరించారు.

ప్రస్తుతం 23 కెమెరాలు...

మార్కెట్‌లోని ప్రధాన పరిపాలన భవనం, పత్తి, అపరాలు, రైతు విగ్రహం, నాలుగు ప్రధాన కూడళ్ల, మిర్చి, పసుపు, పల్లి యార్డులతోపాటు రెండు గేట్ల వద్ద, గోదాంల సమీపంలో ప్రస్తుతం 23 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. ఇందులో గతంలో వివిధ కారణాలతో సుమారు 10 కెమెరాలు పనిచేయలేదు. ఈ క్రమంలో వాటికి మరమ్మతులు చేసి.. భద్రత బాధ్యతలను సంబంధిత ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ గార్డులకు అప్పగించారు. సీసీ కెమెరాలు పనిచేయకపోయినా, వాటిని ఎవరైనా ధ్వంసం చేసినా, దొంగతనానికి గురైనా సంబంధిత సెక్యూరిటీ గార్డుల వేతం నుంచి కోత ఉంటుందని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో అవి పకడ్బందీగా పనిచేస్తున్నాయి. అయితే గతంలో క్రయవిక్రయాల సీజన్‌లో మార్కెట్‌లో నిత్యం గొడవలు జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. రైతులు, అడ్తీదారులు, హమాలీలు రోడ్డెక్కిన ఘటనలు సైతం పోలీసులను ఇబ్బందులకు గురిచేశాయి. ఈ నేపథ్యంలో మరింత నిఘా పెంచాలని.. ఎవరు గొడవ పడినా వెంటనే పుటేజీ ద్వారా గుర్తు పట్టవచ్చని.. మార్కెట్‌లో గుర్తించిన స్థలంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మార్కెట్ యంత్రాంగానికి పోలీస్ అధికారులు సూచించారు. ఈ మేరకు మార్కెట్ అధికారులు ప్రతిపాదనలు పంపించగా.. మంజూరయ్యాయి. ఇప్పటికే మార్కెట్‌లో బయోమెట్రిక్, హ్యాండ్ వెయింగ్ మిషన్ల ఏర్పాటు, గుర్తింపు కార్డుల జారీతోపాటు నామ్ అమలు కోసం అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా సీసీ కెమెరాల ఏర్పాటుతో క్రయవిక్రయాల్లో పారదర్శకత పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.


ప్రస్తుతం మార్కెట్‌లో అమర్చిన సీసీ కెమెరాలు





ఎవరికీ తెలియకుండా..



గతంలో పత్తి, మిర్చి సీజన్లలో జరిగిన అల్లర్లు, ఆందోళన దృష్ట్యా ఈసారి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుత సీజన్ ప్రారంభం లోపు మార్కెట్‌లో పూర్తిస్థాయిలో అడుగడుగునా అధునాతన కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. ఎక్కడ అమర్చామనే విషయం ఎవరికీ తెలియకుండా 15 కెమెరాలు ఏర్పాటు చేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మార్కెట్ క్రయవిక్రయాల్లో ఎప్పటికప్పుడు ఏంజరుగుతుందో వీక్షించే విధంగా టీవీలకు అనుసంధానం చేస్తాం. పండ్ల మార్కెట్‌లో కూడా సీసీ కెమెరాలు అమర్చుతాం.

– ఉప్పుల శ్రీనివాస్, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి

నిమజ్జనం రోజు మద్యం షాపుల బంద్

డీజేలు కూడా వాడకూడదు..
- భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలి
- నగర పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

హసన్‌పర్తి: గణేష్ నిమజ్జనం రోజు మద్యం షాపులు మూసి వేయడానికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. వినాయక నిమజ్జనానికి హసన్‌పర్తి పెద్ద చెరువును శనివారం సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే ట్రాక్టర్లు అప్ అండ్ డౌన్ ప్రాంతాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వంద మీటర్ల దూరంలో ఒక లైటును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలన్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 25 మట్టి వినాయకులను ప్రతిష్ఠించినట్లు చెప్పారు.

రెండు వేల మంది సిబ్బందితో బందోబస్తు

గణేష్ నిమజ్జనం సందర్భంగా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండువేల మందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీపీ తెలిపారు. నిమజ్జనానికి నగర పరిధిలో తొమ్మిది ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. దీంతో పాటు చిన్న చిన్న చెరువుల వద్ద కూడా నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే నిమజ్జనానికి తరలివచ్చే భక్తులు ఆయా వాహనాల ముందు డీజేలు (సౌండ్ బాక్సులు) కూడా వాడకూడదని,వాటిని పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. ఒకవేళ వినియోగిస్తే మండపాల నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

కులమతాలకు అతీతంగా..

ఈ నవరాత్రి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సుధీర్‌బాబు పిలుపునిచ్చారు. ఉత్సవాల విజయవంతానికి ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ జనార్దన్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్, ముదిరాజ్ మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నర్సింహారాములు, జిర్ర కుమారస్వామి, పిట్టల సదానందం, శీలం సారయ్య, టీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు జిర్ర అనిల్, పెంబర్తి సర్పంచ్ సారయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి

వరంగల్ క్రైం: పోలీసులు మర్యాదగా ప్రవర్తిస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ జి. సుధీర్‌బాబు సూచించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో రుద్రమదేవి ప్రాంగణంలో ట్రైనీ కానిస్టేబుళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ నవరాత్రుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ నవరాత్రులు, నిమజ్జనం సమయంలో ట్రైనీ కానిసేబుళ్లు సీనియర్ అధికారులు, పోలీసులతో కలిసి పనిచేయాలని తెలిపారు. మండపాల వద్ద పోలీసులు నిర్వాహకులు, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. కమిషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌కు కానిస్టేబుళ్లను ఎంపిక చేయటం జరిగిందని, విధులు నిర్వర్తించే సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. నిమజ్జనం సమయంలో విగ్రహాలతో తరలివచ్చే ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని, ఎక్కడైన ఊహించని సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. శిక్షణ సమయంలో ఇలాంటి విధులను నిర్వర్తించటం అదృష్టంగా భావించాలని, దీనివల్ల భవిష్యత్‌లో నిర్వర్తించే విధులకు మంచి అనుభవం వస్తుందన్నారు. మామునూరు పోలీసు ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్న 547 మంది కానిస్టేబుళ్లకు విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ వేణుగోపాల్‌రావు, ఏసీపీలు మురళీధర్, చైతన్యకుమార్, జనార్దన్, శోభన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, ఆర్‌ఐ నాగయ్య, ఆర్‌ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి, శిక్షణ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

వంగిన రైలు పట్టాకు మరమ్మతు

రైల్వేగేట్: నగరంలోని వరంగల్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ప్లాట్‌ఫామ్–1 వైపు ఉన్న రైలు పట్టా పైభాగం గుంతపడింది. ఇది గమనించిన సంబంధిత సిబ్బంది అలర్ట్ అయ్యారు. రైలు ప్రమాదం జరుగకుండా పట్టాకు రెండు వైపులా మరో పట్టాలు ఏర్పాటు చేసి నట్లు భిగించారు. ప్రమాదం జరుగకుండా కావాల్సిన చర్యలు తీసుకున్నారు.


మరమ్మతు చేస్తున్న సిబ్బంది

కార్మికులకు హాని చేస్తే ప్రతిఘటిస్తాం..

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా

న్యూశాయంపేట: రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గానికి హాని చేస్తే తగిన ప్రతిఘటన తప్పదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సాయిబాబా హెచ్చరించారు. శనివారం హన్మకొండ కళ్యాణి పంక్షన్‌హాల్‌లో రెండు రోజుల సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న కార్మికుల కనీస వేతనాల జీఓ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 19న చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ విధానాలు శ్రామిక ప్రజలకు కీడు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర నాయకులు ఆర్.సుధాభాస్కర్, పి.రాజారావు, పాలడుగు భాస్కర్, ఎస్.రఘు, జయలక్ష్మి, జి.వెంకట్, యాదానాయక్, రాములు, వీఎస్‌రావు, కిరణ్, జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ప్రభాకర్‌రెడ్డి, టి.ఉప్పలయ్య, నాగేశ్వరావు, ప్రకాశ్, సారంగపాణి, రామస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

నామినేటెడ్ పదవుల కోసమే ‘తక్కళ్లపల్లి’ ఆరాటం

వరంగల్: నామినేటెడ్ పదవుల కోసమే టీడీపీ నేత గండ్ర సత్యనారాయణరావుపై ఆరోపణలు చేస్తున్నాడని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు అశోక్‌కుమార్ ఆరోపించారు. హన్మకొండలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా గణపురం మత్స్యకార్మిక సంఘం ఎన్నికల్లో టీడీపీ ప్యానల్ గెలిచిన వారితో పాటు కుటుంబ సభ్యులపై స్పీకర్ అనుచర గణం ఒత్తిళ్లు తీసుకువచ్చారన్నారు. కమిటీ ఎన్నిక కాకుండా మంత్రి తలసానితో నిలిపివేత ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని అన్నారు. టీడీపీలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న రవీందర్‌రావు పదవుల కోసం దిగజారి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని టీడీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు చాడా రఘునాథరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు హన్మకొండ సాంబయ్య, ఎండీ,రహీం, మార్గం సారంగం, ఓరం సమ్మయ్య, శ్యాం, రాజగోపాల్, ఈశ్వరాచారిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పుల్లూరు అశోక్‌కుమార్

డీసీసీబీని భ్రష్టు పట్టించిన ‘జంగా’

- టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి

హన్మకొండ అర్బన్: పేదలు, రైతులకు చెందాల్సిన రూ. 7 కోట్ల డీసీసీబీ డబ్బులను కుటుంబ సభ్యుల పేర్లతో రుణాలు పొంది వందేళ్ల చరిత్ర ఉన్న డీసీసీబీని భ్రష్టు పట్టించింది జంగా రాఘవరెడ్డినేనని టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శనివారం హన్మకొండ రాంనగర్‌లోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జంగా రాఘవరెడ్డి డీసీసీబీ కుర్చీ కోసం పాకులాడుతూ ఎర్రబెల్లి దయాకర్‌రావుపై పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. బ్యాంకులో అక్రమాలు జరిగాయని విచారణల్లో తేలినా కోర్టు మెట్లు ఎక్కి స్టేలు తెచ్చుకుంటున్నారన్నారు. భార్య, బిడ్డల పేర్లతో రుణాలు పొందింది వాస్తవం కాదా అని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మచ్చ లేని దయాకర్‌రావుపై ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. టీఆర్‌ఎస్ నాయకుడు సాంబారి సమ్మారావు మాట్లాడుతూ డీసీసీబీ ఎన్నికలే అవినీతి, అక్రమాలు, కిడ్నాప్‌లతో జరిగాయని, నాటి నుంచి నేటి వరకు బ్యాంకులో అవినీతి అక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు ఇండ్ల నాగేశ్వర్‌రావు, భరత్‌కుమార్‌రెడ్డి, కమరున్నీసా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

సంక్షిప్తం..

కాజీపేట జంక్షన్‌లో రైల్వే డ్రైవర్ల ఆందోళన

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే డ్రైవర్ల కార్యాలయం ముందు శనివారం రైల్వే డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. దక్షిణ మధ్య రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో డ్రైవర్లు ఈ నిరసన, ఆందోళన చేపట్టారు. డ్రైవర్ల పని గంటలు తగ్గించాలని, సెలవులు, సిక్ లీవ్‌లు మంజూరు చేయాలని, 8 గంటల విరామంతో హెడ్‌క్వార్టర్ పరిధిలో ఉండేలా చూడాలని డ్రైవర్లు ఆందోళన చేశారు. అనంతరం లోకో రన్నింగ్ స్టాఫ్ నాయకులు రైల్వే అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో డ్రైవర్లు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వే విధివిధానాలు ప్రకటించాలి


మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

హసన్‌పర్తి: భూ సర్వేపై విధివిధానలు ప్రకటించాలని సీపీఎం అర్బన్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి కోరారు. శుక్రవారం నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూసర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గుమ్మడి రాములు, పుల్లా అశోక్, జనగాం శ్రీనివాస్, బొనగాని శ్రీనివాస్, వల్లాల గంగాధర్, గొల్గొండ కుమార్, పెండ్యాలరవి, తాళ్లపల్లి జయ, పద్మ, జోరిక మొగిళి, రజిత, ఐలయ్య పాల్గొన్నారు.

అర్బన్ కలెక్టరేట్‌లో యువకుడి వీరంగం

ఎంజీఎం/హన్మకొండ అర్బన్ : మద్యం మత్తులో అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో ఓ యువకుడి వీరంగం సృష్టించిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సుబేదారి ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం... లేబర్‌కాలనీకి చెందిన భరద్వాజ్ అనే వ్యక్తి మద్యం మత్తులో అర్బన్ కలెక్టరేట్‌కు చేరుకున్నాడు. తాను ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న క్రమం తనకు అత్త, భార్య ఆటోకు అద్దెకు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో తన సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకుంటానని కలెక్టర్ కార్యాలయం వద్ద నానా హంగామ సృష్టించాడు. ఒకానొక దశలో ఆత్మహత్యకు పాల్పడుతానని అక్కడ ఉన్న అందరిని బెదిరించాడు. యువకుడు మద్యమత్తులో చేస్తున్న ఆగడాలను గమనించిన ఉద్యోగులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని యువకుడి పరిస్థితిని గమనించి 108 సిబ్బంది ద్వారా ఎంజీఎంకు తరలించారు. కాగా ఇక్కడ చికిత్స అందించేందుకు వైద్యులు ప్రయత్నించగా ఆస్పత్రి నుంచి పరారైనట్లు ఔట్‌పోస్టు సిబ్బంది తెలిపారు.


వీరంగం సృష్టించిన భరద్వాజ్

Education

స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

■ **PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥** 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-596549]

ITI SEATS

■ **శ్రీసాయితేజ ITI,** జనగామలో ఎలక్ట్రిషియన్ & డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. ఇదే చివరి అవకాశం. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. [W-847390]

■ **శ్రీసాయి ఆదిత్య ITI,** జఫర్‌గడ్ రోడ్, స్టే॥ఘన్‌పూర్‌లో ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. ఇదే చివరి అవకాశం. [W-847391]

■ **Ekashila ITI, Jangaon.** Established in 1981. ISO Certified Institutionలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, Diesel Mechanic మరియు Electronic Mechanic ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర: 9848470667. [W-847396]

SPOT ADMISSIONS

■ **నర్సింగ్ (ANM), MLT,** అగ్రికల్చర్, ఎలక్ట్రిషియన్, D.O.A, DMIT మరియు Male నర్సింగ్. Q: 10th, ఇంటర్, డిగ్రీ, (O/R) అడ్మిషన్స్. సంప్ర: 9849819819, 9177631014. [W-618491]

EDUCATION

■ **మదీన & నవభారత్ హిందీ పండిట్** కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note: మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ - 8885505185, ప్రిన్సిపల్ - 9642657140. [L-598016]

■ **Inter/Degree One Sitting Direct** 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.Ed/P.hd. Cont: 9966028640 [HA-529]

2017-18 ADMISSIONS

■ **2017-18 Admissions** available in D.Ed, B.Ed, TPT, HPT, ITI (గ్యారంటీ పాస్) Cont: 9533406650, 7416864330. [W-596569]

Real Estate

FOR SALE

■ **451 చ.గ.ల భూమి, ఇల్లు,** మెయిన్ ఏరియాలో నో బ్రోకర్స్/ఏజెంట్స్, నిజమైన పార్టీలు కాల్: 9030614149. [WB-21669]



TO-LET

■ **HNK,** శ్రీనివాసనగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా (లేబర్ ఆఫీస్ వెనుకాల) 2BHK, 3rd ఫ్లోర్ రూ॥ 5500/- 24hrs నీటి వసతి. కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175. [W-596574]

HOUSE FOR SALE

■ **వరంగల్, దయానంద కాలనీలో** 120 గజాల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. సెల్: 8466077855, 9390527855. [W-596617]

■ **2 Adjacent Independent** RCC Old Houses 640 & 520 Sq.Yds. H.No. 5-8-85 with all Amenities for Sale @ Lashkar Bazar, Opp: Gopi Krishna Residency Hanmakonda, Warangal. Ph: 9121002691. [HA-189208]

FLAT FOR SALE

■ **3 BHK Flat available for** Rent. Srinivasa Colony, Behind Sumangali Function Hall, Hanamkonda. Ph: 7893279159, 7396083929. [WA-10970]

FOR SALE

■ **1500 గజాల ల్యాండు with 6 Rooms,** RCC కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో గలది అమ్మబడును. RTC బస్టాండ్ దగ్గర, గ్రా&మం॥ వెంకటాపురం (ములుగు). 9390122847, 7675016477, 7095583607. [W-618498]

PLOT FOR SALE

■ **కాజీపేట** దర్గా ప్రక్కన, పక్కా రిజిస్ట్రేషన్ గల 100గ॥ ప్లాటు 4 లక్షలకే అమ్మబడును. మొత్తం ప్లాటు 213 గ॥ (నో బ్రోకర్స్) సంప్ర: 9949304956. [W-618500]

■ **HNK, 100Ft Road** (తులసి బార్ దగ్గర) Two Sides 30' Road, LRS, Clear Title, 50x45, 245 yards Square Corner ప్లాటు అమ్మబడును. సంప్ర: 9700459171. [W-596550]

■ హైదరాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ.లకే HMDAలో ప్లాట్స్ కలవు. 22 లక్షలకే 2BHKహౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. Ph: 9642151387. [HA-1592]

RENT / LEASE

■ **HNK, కొత్తూరుజెండా - కుమార్‌పల్లి రోడ్డులో** 4 అంతస్థుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/అద్దెకు, నర్సింగ్‌హోమ్‌లు /బ్యాంక్‌లకు/ మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వ & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/ అద్దెకివ్వబడును. సంప్ర॥ 9032473508, Email:renthnk@gmail.com [WA-2258]

కుడా లేఅవుట్ ప్లాట్లకై

■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-596556]

Services

టైలరింగ్ శిక్షణ

■ ఏలీము చారిటబుల్ ట్రస్ట్ తరుపున టైలరింగ్ ట్రైనింగ్ నేర్పించబడును. ప్రతి నెల 500 రూ॥లకు నేర్పించబడును. గణేష్‌నగర్, గుండ్ల సింగారం, HNK. జి.వి.పాల్- 9959326844, 9182271092. [W-596573]

CIBIL SERVICES

■ **CIBILకి** సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-596611]

CITY@PEST CONTROL

■ **చెదలు, బొద్దింకలు కొత్తగా కట్టబోయే** బిల్డింగ్‌లకు ట్రీట్‌మెంట్ చేయబడును. Reg.No.1816, 15సం॥ గ్యారంటీ. సంప్ర: City@PestControl. Cell: 9246364485, 9542487565. [W-596602]

ఆక్యుపంక్చర్ / ఆక్యుప్రెజర్ సెంటర్

■ **బేతెస్థ ఆక్యుపంక్చర్/ ఆక్యుప్రెజర్** సెంటర్: మోకాళ్ళ, మెడ, నడుము నొప్పులు & పక్షవాతం మొ॥ నయం చేయుటకు సంప్ర: మల్లికాంబ మనోవికాస కేంద్రం ఎదురు, న్యూబస్టాండ్, HNK. 9908589844. [W-596523]

HARSHA CATERING

■ **Harsha Outdoor Caters if you** ♥ good, Food, you'll ♥ us. Cont: Balasamudram Main Road, Hanamkonda. Contact: Cell: 9392667700, 9848072151. [W-596548]

MOSQUITO SCREENS

■ **దోమల నివారణకై అల్యూమినియం** Musquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing, ప్రొ॥ బి.కిషన్- 9849467379. [W-596557]

వాస్తు యోగి

■ **వాస్తు జగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు** ఎనర్జీ స్కానర్ మరియు లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. V.B గణేష్ స్వామి, 8500967548, [W-618496]

యాత్రలు

■ **కావేరి పుష్కరాల సందర్భగా...** శ్రీరంగం, రామేశ్వరం, కన్యాకుమారి, త్రివేండ్రం, శబరిమలై, తిరుపతి. బయల్దేరు తేది: 8th సెప్టెంబర్. 9 రోజులు భోజనంతో 8500/- 9949758499, 8522881919. [W-596610]

■ **2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11** పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్: 93983 36779. [P-872906]

GOLD FINANCE

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8490]

WATER PROOFING

■ **We undertake Water Proofing Slabs/** Bathrooms/ Water Tank, Gronting Works & Materials available. SriSai Engineers Consultancy, Circuit House Rd, HNK. 9492187832, 0870-2566266. [WA-639]

OLDAGE HOME

■ **మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్** పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ **కందిపప్పు ఉడికించనవసరం లేదు,** చింతపండు పులుసు పోయనవసరం లేదు. కారం, ఉప్పు, సాంబార్ మసాలా అవసరం లేదు. కూరగాయలను సాంబార్ మిక్స్ నీటిలో కలిపి 5-10ని॥ మరిగించి తాలింపు వేయవలెను. తెలంగాణ 10 జిల్లాలకు ఇన్వెస్టర్స్, డీలర్స్ కావలెను. 9700937979. [W-596614]

■ **రూ.3500/-తో** ప్రొడక్ట్స్ తీసుకొని బిజినెస్ చేస్తూ 8500/- పైన సంపాదించుకునే అవకాశం. ప్రతివారం ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ 9959974159, 9966338626. [W-596605]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ **నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్** పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-171]

HEALTH CARE



ఓజస్వి ఎనర్జీ సెంటర్

■ పెళ్లి, ఉద్యోగం, అనారోగ్యం, ఆర్థిక సమస్యలు, వ్యాపార వృద్ధి, కట్టడాలు కూల్చకుండా అడ్వాన్స్ సైంటిఫిక్ వాస్తు సవరణ మరియు ఆరాచెకింగ్, చక్ర హీలింగ్, కలర్ థెరపి, క్రిస్టల్స్ థెరపి, మొ॥వాటిని శాస్త్ర- సాంకేతిక పద్ధతిలో సవరించబడును. సంప్ర: షాప్ నెం.15, 2nd ఫ్లోర్, M.S.రెడ్డి కాంప్లెక్స్, చౌరస్తా, హన్మకొండ. సెల్: 9652566007, 9491013663. [W-596615]

పైల్స్, ఫిస్టులా

■ పైల్స్, ఫిస్టులా, ఫిషర్ **99.9%** సక్సెస్ for Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications. సంప్ర: డా॥ జి.హేమలత, 9491819416, 9440428208. [W-596539]

శ్రీలక్ష్మి ఆక్యుపంక్చర్ క్లినిక్

■ మోకాళ్ల నొప్పులు, నడుం నొప్పులు, స్త్రీల ఆరోగ్య సమస్యలు, సయాటిక, షుగర్ వ్యాధులు నయం చేయబడును. మావద్ద ఆక్యుప్రెజర్ & మాగ్నెటిక్ థెరపి నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. సంప్ర॥ సీనియర్ ఆక్యుపంక్చరిస్ట్, HR చిదిరం శ్రీనివాస్, హనుమాన్ గుడి దగ్గర, బస్టాండ్ రోడ్, HNK. 9959028820. [W-596613]

BODY MASSAGE

■ **Body Massage & Steem Bath** (A Complete Ayurvedic). Service available at your home # Sreeja Men's Parlour. Near: Raj Hotel, HNK. 8106228055. [W-618484]

SEX SPECIALIST

■ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు,అంగస్తంభన, శీఘ్రస్కలనం, అన్నిరకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్, డా॥ SK.సర్కార్,D.N.Y.S కొత్తబస్టాండ్ రోడ్, HNK. 9346366031. [WA-3273]

శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్

■ ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో చికిత్సకై సంప్ర॥ 28 సం॥ల Exp. Dr. Ch. జితేందర్, BHMS, శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూబస్టాండ్, HNK. 9849117394. [W-618387]

Wanted

■ **కోహినూర్ సెక్యూరిటీ సర్వీసెస్,** హన్మకొండ, కాజీపేట, వరంగల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సంప్ర: 8142017304, 7097709695. [W-596542]

■ **I-IV విద్యార్థులను** 6pm- 8-30pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన Lady Tutors కావలెను. శరత్ ట్యుటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్: 9949202402. [WA-3584]

■ **ఉమ్మడి వరంగల్ జిల్లాలో** ఉద్యోగ అవకాశాలు. Q:10th to డిగ్రీ, ITI P/F, ఫీజు లేదు. పోస్టులు:110. ఈ అవకాశం మొదటి 100 మందికి మాత్రమే. WGL: 9951944771, ఖాజీపేట: 9848131520. [S-615944]

■ **Associated with CDSL** వరంగల్ జిల్లాలో GST Suvidha Centre కొరకు సంప్రదించగలరు. WGL: 9441237056, BHPL: 9908889240. [W-596608]

■ **హన్మకొండ చౌరస్తాలోని క్రోని స్పోర్ట్స్** వరల్డ్‌లో కంప్యూటర్ Billing Operator మరియు షాపులో పని చేయుటకు పర్మినెంట్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9849210696. [W-596612]

■ **Ideaలో** పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అ: 10th & above. సంప్ర: కిషన్‌పుర, HNK. Cell: 9010354884. [W-618497]

■ **GNM** నర్సులు మరియు ఆయాలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్. [WA-232]

■ **మిత్ర రెసిడెన్సీ(లాడ్జ్) లో పని చేయుటకు** రూమ్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. రూం+ భోజనం & ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 0870-6450999, 9700094562. [W-618495]

■ **విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్** ల్యాబ్‌కు వరంగల్, హన్మకొండ, జనగాంలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999. [B-594]

■ **వికలాంగులకు మాత్రమే.** రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి. A: 18-35, Q: 10th & Above @Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad. Ph: 9000714503/ 9177787042. [H-693520]

■ **ప్రముఖ కంపెనీలో పని చేయుటకు టెలీ కాలర్స్** (Female No Age Limit), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Part Time/ Full Time, మంచి జీతం+ఇన్సెంటివ్ కలవు. ఫోన్: 9908350039 [H-693784]

■ **పనివారు కావలెను.** హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను. సంప్ర: 9032688849/040-66207272 [H-693227]

■ **Field Service Technicians for a** Reputed co. at Hyderabad. Free Accomodation Qly: ITI/Diploma/ SSC, Salary+Inc @ 9298055992. [H-691254]

WANTED TEACHERS

■ **Wanted Teachers.** English (High School) (VI-X) & Ayahs. Contact immediately. AVANTHI High School, Hunter Road, HNK. Cell: 9666025025. [WA-22889]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

• హన్మకొండ: 9705346426, • కేయూక్యాంపస్: 9705346414, • హన్మకొండ కల్చరల్: 7386884414,
• నయీంనగర్ 8519982656, • హన్మకొండ అర్బన్: 9849450494, • కాజీపేట : 9705346409,
• కాజీపేట రూరల్ : 9705346422, • కాజీపేట అర్బన్ : 9550555808,
• న్యూశాయంపేట: 9912217668, • హన్మకొండ చౌరస్తా/స్పోర్ట్స్: 9949835990

మా డివిజన్.. మా సమస్యలు..

మడికొండ: గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ మడికొండలోని శ్రీ మెట్టురామన్న కాలనీ–ఫేజ్ 1, 2, 3లో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు లేవు, కుక్కల బెడద, వీధులలో విద్యుత్ స్తంభాలు లేవు, లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 33వ డివిజన్ 8 గ్రామాలతో ముడిపడి ఉంది.

ప్రధాన సమస్యలు ఇవే..

- మెట్టురామన్న కాలనీ ఫేజ్–1, ఫేజ్–2, ఫేజ్–3లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.
- తరాలపల్లి యాదవనగర్ రోడ్డు వర్షం పడితే చిత్తడిగా మారుతుంది.
- అయోధ్యపురం రోడ్డు, ఆర్ఎన్ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న కాలనీలో కరెంట్ స్తంబాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రులు కాలనీకి వెళ్లాలంటే విషపురుగులు తిరగడంతో భయందోళన వ్యక్తం చేస్తున్నారు.
- డివిజన్‌లో దోమలు ఎక్కువగా ఉన్నాయి. వాటి నివారణకు ఫాగింగ్ చేయడం లేదు.
- రాంపూర్‌లో తాగునీటికి తీవ్ర ఇబ్బందిగా ఉంది. వాటర్ ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్నా సరిపోవడం లేదు.



శ్రీమెట్టురామన్న కాలనీలో రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

సమస్యలు పరిష్కరించడానికి కృషి



33వ డివిజన్‌లో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నా. మడికొండలోని మెట్టురామన్న కాలనీలో సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాధనలు రూపొందించాం. అన్ని గ్రామాలలో అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే అరూరి రమేష్, మేయర్ నన్నపునేని నరేందర్ దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయిస్తా. 33వ డివిజన్‌లో అన్ని విలీన గ్రామాలే ఉండటంతో స్థానికంగా నిధుల కొరత ఉంది.

– తొట్ల రాజు యాదవ్, 33వ డివిజన్ కార్పొరేటర్

వాటే.. వాటర్ ఫ్రూట్



వాటర్ యాపిల్స్



వాటర్ యాపిల్ పండ్లను చూపిస్తున్న మోహన్

పండు పండు పండు ఎర్రపండు యాపిల్ దాని పేరు... అని పాడుతూ యాపిల్‌ను ఆరగిస్తున్నారా.. అయితే ఒక్క నిమిషం ఆగండి. ఈ యాపిల్‌ను చూస్తే.. పండు పండు పచ్చ పండు వాటర్ యాపిల్ దాని పేరు అని పాడుతారు. ఇక ఆ యాపిల్ తిన్నారంటే వావ్ వాటే వాటర్ ఫ్రూట్ అనక మానరు.

- కాజీపేట అర్బన్

- రోగ నిరోధక శక్తి పెంపునకు దోహదం
- నగరంలో అరుదైన యాపిల్ పండ్లు

యాపిల్ అనగానే మనకు ఎర్రని రంగులో నిగనిగలాడుతూ... నగరంలోని రోడ్ల వెంట తోపుడు బండ్లపై కనిపిస్తుంది. ఈ మధ్య యాపిల్ బేర్ సైతం నగరవాసులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు కొత్తగా వాటర్ యాపిల్ నగరంలో పండుతోంది. ఈ కొత్తరకం యాపిల్ జనాలను ఆకర్షిస్తోంది. సర్వసాధారణంగా యాపిల్ పండు శీతల ప్రదేశాల్లో పండుతుంది. కానీ నేడు యాపిల్ బేర్ లానే కొత్తగా వచ్చిన వాటర్ యాపిల్ సైతం నగరంలో సాగవుతూ అందరిని విస్మయపరుస్తోంది.

మోహన్ తోటలో పూచింది...

వరంగల్ ఆకాశవాణి కేంద్రంలో టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్.గాదె మోహన్ స్వతహాగా వన ప్రేమికుడు. తన ఇంటినే ఉద్యానవనంగా తీర్చిదిద్దాడు. పెరట్లో వివిధ రకాల పండ్లు, పువ్వుల మొక్కలను పెంచుతున్నాడు. ఏడాదిన్నర వయసున్న వాటర్ యాపిల్ చెట్టును తెచ్చి ఇంట్లో పెంచుతున్నాడు. సాధారణంగా యాపిల్ కశ్మీర్ వంటి ప్రదేశాల్లో పండుతుంది. అది కాత కాచే సమయం మార్చి, ఏప్రిల్ నెలలు. కానీ మోహన్ ఇంట్లోని వాటర్ యాపిల్ ఆగస్టులో సైతం కాత కాస్తూ అందరిని ఆకర్షిస్తోంది. ఒక చెట్టులోని కొమ్మకు సుమారు 30 నుంచి 40 పండ్లు కాచాయి.

రోగనిరోధక శక్తి పెంపుదలకు...

వాటర్ యాపిల్ రుచిగా ఉంటూ పూర్తిగా నీటిని కలిగి ఉంటుంది. ఈ పండును తినడం ద్వారా రోగ నిరోధక శక్తికి పెరుగుతుందని డాక్టర్లు సలహా ఇస్తున్నారు. మార్కెట్‌లో కిలో వాటర్ యాపిల్ 200 నుంచి 500 వరకు ధర ఉంది. ఈ రకం యాపిల్ చెట్లు అధికంగా రాజమండ్రిలో కనిపిస్తాయి.

New Product

బజాజ్ సిటీ 100



వరంగల్:

బజాజ్ సిటీ 100 కొత్తగా 3 మోడళ్లతో మార్కెట్‌లో విడుదలయింది. కొత్తగా ఇందులో ఎలక్ట్రిక్ స్టార్ట్ సదుపాయం ఉంది. అలాగే, ఫోర్ స్ట్రోక్, 100సీసీ ఇంజన్, 8.2బిహెచ్‌పీ సామర్థ్యం ఉంది. అల్లాయి వీల్స్ ఉండడం దీని ప్రత్యేక ఆకర్షణ. డబుల్ స్ప్రింగ్ సస్పెన్షన్, ఆన్‌రోడ్ రూ.52,000లు (అన్ని కలపి) లీటర్‌కు 80 కిలోమీటర్లు నడుస్తుంది. ఇంజన్ బీఎస్–4 శ్రేణికి చెందింది.

PUBLIC DEMAND

విద్యుత్ స్తంభాలు వేయాలి



మడికొండ: మడికొండలోని 33వ డివిజన్‌లో అయోధ్యపురం రోడ్డు ఎదురుగా ఉన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాము. రాత్రి సమయంలో విషపురుగులు సంచరిస్తున్నాయి. బయటకు వెళ్లాలంటే ప్రజలు భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుంటున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు వేసి వీధిలైట్లు అమర్చాలి.

– తప్పెట సతీష్, మడికొండ

సైడు కాల్వను నిర్మించాలి



మడికొండ: మడికొండలోని 34వ డివిజన్ అంబేద్కర్ సెంటర్ వద్ద నిలిచిన మురుగును తొలగించడం లేదు. దీంతో దుర్గంధం వెదజల్లుతుంది. ఇంట్లో ఉండలేకపోతున్నాం, బయటకు రాలేకపోతున్నాం. మురుగు కాలువ కొత్తగా నిర్మిస్తామని అధికారులు చెప్పి సంవత్సరమవుతున్నా అతీగతి లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మురుగును తొలగించి, సైడు కాలువ నిర్మించాలి.

– సోమ సంతోష్, మడికొండ

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికపై

హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

గణపురం(భూపాలపల్లి): గణపురం మత్స్య సహకార సంఘం చైర్మన్ ఎన్నికపై అధికార పార్టీ నేతలు బెదిరింపులకు గురిచేస్తున్నారని డైరెక్టర్‌గా గెలుపొందిన మునిగాల కుటుంబ రమేష్ కుటుంబ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21న జరిగిన గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లకు ఐదుగురు టీడీపీ సభ్యులు, నలుగురు టీఆర్‌ఎస్‌కు చెందిన డైరెక్టర్లు గెలుపొందారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ ప్యానల్ నుంచి తాము గెలుపొందామని, టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన చైర్మన్‌ను గెలిపించాలని స్పీకర్ అనుచరులు, పోలీసులు బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి ఓటు వేయాలని తమపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. తాము వినకపోవడంతో బెదిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ అనుచరులు, పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని రమేష్ కుటుంబ సభ్యులు కోరారు.

పాడి-పంట

విజృంభిస్తున్న అగ్గి తెగులు



రాకేష్
మండల ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి

కొత్తగూడ(ములుగు): వింత వాతవరణ పరిస్థితుల కారణంగా ఏజెన్సీలో అగ్గి తెగులు విజృంభిస్తోంది. మధ్యాహ్నం వరకు ఉక్కబోత సాయంత్రం పలుచటి చినుకులుపడుతూ మబ్బులు ఏర్పడటంతో అగ్గి తెగులు విస్తృతంగా వ్యాపిస్తోంది. దీంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక్కో రైతు రెండు మూడుసార్లు పిచికారి చేసినా పంటలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మందుల కోసం పెస్టిసైడ్ షాపులకు పరుగులు తీస్తున్నారు. ఈ తెగులు ఒక్క రోజులోనే వరిపొలం మొత్తం వ్యాప్తి చెందుతోంది. ఆరుగాలం శ్రమించి నారు దశ నుంచి కాపాడుకున్న రైతుకు కన్నీళ్లే మిగులుస్తోంది. ఏపుగా ఎదుగుతుందని సంతోషించే దశలో అగ్గితెగులు ఏడిపిస్తోందని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



తెగులు సోకి మాడిపోయిన వరిగంటను చూపిస్తున్న రైతు

అగ్గితెగులు లక్షణాలు

వరి ఆకులపై నల్ల నల్ల మచ్చలు కనిపిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే విస్తరించి ఆకులు మొత్తం మాడిపోతాయి. గుంపులు గుంపులుగా వరి గంటలు కుంగిపోతాయి.

రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలి

అగ్గి తెగులు రాకుండా రైతులు ముందుస్తు చర్యలు చేపట్టాలి. తెగులును తట్టుకునే విత్తనాల ఎంపిక చేసుకోవాలి. ఎంపిక చేసుకున్న విత్తనాలను విత్తన శుద్ధి చేసుకోవాలి. సన్న రకాలకు మొదటి స్ప్రేలో కార్బండిజం, మాంకొజెబ్‌లను కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు రాకుండా అడ్డుకోవచ్చు. తెగులు వచ్చిన తరువాత ట్రైసైక్లోజోల్ 75 శాతం 15 రోజులకోసారి పిచికారీ చేసుకోవాలి. అలా చేస్తే ఇంతకు ముందు ఆకులపై వచ్చిన మచ్చలు పోవు కానీ కొత్త ఆకులపై మచ్చలు రావు. అగ్గి తెగులు వచ్చిన వరి పొలంలో మెడ విరుపు తెగులు కూడా వచ్చే అవకాశం ఉంది. పంట పొట్ట దశలో, ఈనిన తరువాత పాలు పోసుకునేలోపు ట్రైసైక్లోజోల్ 75 శాతాన్ని తప్పకుండా పిచికారీ చేయాల్సి ఉంటుంది. వరి పంటలో యూరియా వాడకాన్ని తగ్గించి, కాలిబాటలు తీసుకుంటే తెగుళ్లు, సుడి దోమ లాంటి వాటి నుంచి పంటను కాపాడుకోవచ్చు.

– రాకేష్, మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి

ఎన్‌ఎంఆర్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

- 14 జీఓ అమలుచేయాలి
- ఆగస్టులో టోకెన్ సమ్మె
- మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం

మహబూబాబాద్: మున్సిపాలిటీల్లో, నగర పంచాయతీల్లో స్వల్ప వేతనాలతో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఎన్‌ఎంఆర్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మునిసిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధ) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల, కార్మిక సంఘం(జేఏసీ) రాష్ట్ర నాయకుడు కె.ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం పట్టణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. సంఘం నాయకుడు సింగు రమేష్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచి మిగిలిన మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారందరికీ పర్మినెంట్ చేయాలని, జీఓ 14ను అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో టోకెన్ సమ్మె చేపడుతున్నామన్నారు. మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 29న ప్రిన్సిపల్ సెక్రటరీతో సమస్యలపై చర్చలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఏసురత్నం

భవిష్యం



మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం
వాతావరణం
గరిష్టం కనిష్టం
గరిష్టం కనిష్టం
32.4/25.2
32.6/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి




మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

విఘ్నమేల.. వినాయకా..!

జీఎస్టీ ప్రభావంతో పెరిగిన విగ్రహాల ధరలు

- పెరిగిన మండపాలు, డెకరేషన్, పూజ సామగ్రి ధరలు
- దక్షిణ పెంచిన అయ్యగార్లు, ట్రాన్స్‌పోర్టు వాహనదారులు
- ధరలను చూసి బెంబేలెత్తుతున్న గణపతి మండపాల నిర్వాహకులు



ఆది దేవుడికి సైతం ధరాఘాతం మోయక తప్పడం లేదు. వినాయక విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడి సరుకులపై జీఎస్టీ పన్ను ప్రభావం పడింది. దీంతో విగ్రహాల ధరలను అమాంతం పెంచేశారు. గత ఏడాది కంటే ఈసారి పూజా సామగ్రి, డెకరేషన్, మండపాల ధరలతోపాటు వాహన చార్జీలు సైతం పెరిగాయి. ఫలితంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బెంబేలెత్తుతున్నారు.

– సాక్షి, వరంగల్ రూరల్

వినాయక విగ్రహాలకు ప్రధానంగా పీఓపీ, కొబ్బరి పీచు, వెదురుకర్రలు, ఇనుము వాడుతారు. గత ఏడాదితో పోల్చితే జీఎస్టీతో 20 నుంచి 25 శాతం వరకు విగ్రహాల ధరలు పెరిగాయి. గతంలో పీఓపీ 40 కేజీల బస్తా రూ.500 ఉంటే జీఎస్టీతో రూ.650కి పెరిగింది. దీనికి తోడు వినాయకులకు వేసే రసాయన రంగుల ధరలు సైతం పెరిగాయి. ఇది వరకు 6 ఫీట్ల గణపతి రూ.3 వేలు ఉండేది. ఇప్పుడు రూ.4 వేల వరకు ఉంది. ఇలా ధరలు పెరగడంతో మండపాల వారు ఇబ్బంది పడ్డారు. వినాయక విగ్రహాలు కొనిచ్చే దాతలు సైతం ధరలను చూసి అవాక్కయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వినాయక విగ్రహాల తయారు చేసినవి సరిపోకపోవడంతో అమ్మకందారులు హైదారాబాద్, కరీంనగర్, ఇతర ప్రాంతాల నుంచి వరంగల్‌కు తీసుకవచ్చి విక్రయించారు. ధరలు ఎక్కువగా ఉండడంతో పెద్ద వినాయక విగ్రహాలను తీసుకోవాలనుకున్న వారు సైతం చిన్న విగ్రహాలతో సరిపెట్టుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ చట్టంతో అన్నింటి ధరలు పెరిగాయి. వాటిని చూసి గణపతి మండళ్ల నిర్వాహకులు ఆశ్చర్య పోతున్నారు.

పెరిగిన మండపాల ధరలు..

గత సంవత్సరం 20 ఫీట్ల పొగుడు, 20 ఫీట్ల వెడల్పు మండపానికి రూ.10 వేలు ఉంటే ఈ సంవత్సరం రూ.12 వేల నుంచి రూ.15 వేలకు పెరిగింది. మండపానికి వినియోగించే కర్రలు, తడకలకు ధరలు పెరిగాయి. అన్ని ధరలు పెరిగాయాని మండపాలు వేసే కూలీలు సైతం వారి కూలి పెంచారు.

డెకరేషన్..

సినిమా సెట్టింగులను తలపించే విధంగా మండపాలను ఏర్పాటు చేయడానికి చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. డెకరేషన్‌కు వినియోగించే క్లాత్‌పై ఈ ఏడాది జీఎస్టీ పడడంతో వాటి ధరలు పెరిగాయి. గణపతి మండపం దగ్గర సౌండ్ సిస్టమ్, లైటింగ్ తప్పనిసరి. వీటికి కూడా వారు ధరలు పెంచారు. పెద్ద పెద్ద ఫ్లైవుడ్ సెట్టింగ్‌లకు సైతం ధరలు పెరిగాయి.

పూజ సామగ్రి..

మండపాల్లో కొలువుదీరిన వినాయకుడు నవరాత్రుల పూజలు అందుకుంటాడు. తొమ్మిది రోజుల పాటు పువ్వులు, నూనె, కొబ్బరి కాయలు పూజలో వినియోగిస్తారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సారి వీటి ధరలు 5 నుంచి 10 శాతం పెరిగాయి. గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన వారికి వీటి అవసరం తప్పనిసరి అవడంతో ధర ఎక్కువైనా కోనుగోల చేసి తీసుకువెళ్తున్నారు.

ట్రాన్స్‘పోటు..’

గణపతిని కోనుగోలు చేసిన తర్వాత మండపం వద్దకు తీసుకువెళ్లేందుకు, నిమజ్జనానికి తరలించేందుకు వాహనం అవసరం. నిత్యావసర ధరలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరగడంతో వాహనదారులు సైతం ట్రాన్స్‌పోర్టుకు ధరలు పెంచారు. అయితే కొన్ని ప్రాంతాల్లో కొంత మంది దేవుడి మీద భక్తితో ఉచితంగానే సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు.



అయ్యగార్లకూ..

మండపాల్లో ప్రతిష్ఠించిన గణపతిని తొమ్మిది రోజుల పాటు అయ్యగార్లు పూజలు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. జీఎస్టీ వల్ల అన్ని ధరలు పెరిగాయని తాము సైతం దక్షిణ పెంచామని చెబుతున్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ ఇవ్వాలని అంటున్నారు.





కాగితపు వినాయకుడిని పూజిస్తున్న భక్తులు



పేపర్ గణపతికి జై...

కాజీపేట అర్బన్ : పర్యావరణ పరీరక్షణకు మేము సైతం అంటూ నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన యువతరం యూత్ అసోసియేషన్ పేపర్ వినాయకుడిని స్వయంగా రూపొందిస్తున్నారు. ఏకో ఫ్రెండ్లీ గణేష్‌ను రూపొందించాలని కాగితపు గణపయ్యకు శ్రీకారం చుట్టారు. పది రోజుల వ్యవధిలో 200 కీలోల కాగితాలతో 14 ఫీట్ల ఎత్తు, 6 ఫీట్ల వెడల్పుతో శివలింగార్చన చేస్తున్న గణపతిని రూపకల్పన చేశారు. కేవలం వెదురు బొంగులు, పాత న్యూస్‌పేపర్లు, పనికిరాని కాగితాలను గుజ్జుగా చేసి వినాయకుడి ఆకారాన్ని రూపొందించారు. 2014, 2015, 2016 మూడు సంవత్సరాలు వరుసగా కాజీపేట పీస్ కమిటీచే ప్రథమ బహుమతి అందుకుంటున్నట్లు అసోసియేషన్ భాద్యులు సాధినేని రఘురాం, అల్లం వినోద్‌కుమార్, జీవన్, నరేష్, అక్షయ్, రజాక్ తెలిపారు.

వెదురు గంపలతో విఘ్నేశ్వరుడు

రామన్నపేట: నగరంలోని రామన్నపేటలోని తాపీమేస్త్రీ సంఘం కార్యాలయం సమీపంలో వెదరు చాటలు, గంపలతో రూపొందించిన గణపతి ప్రతిమ అందరినీ ఆకర్షిస్తోంది. వినూత్నంగా రూపొందించిన ఈ గణపతిని ప్రజలు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు.



వెదురు చాట, గంపలతో తయారు చేసిన గణపతి

46 ఏళ్లుగా గజాననుడి సేవలో...

కాజీపేట అర్బన్ : నగరంలోని 31వ డివిజన్‌లోని పద్మాక్షికాలనీలోని బాలాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో 46 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఆలయ దాతల సహకారంతో ప్రతి ఏడాది వినాయకుడికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నట్లు భజన మండలి అధ్యక్షుడు గందె కృష్ణ, కోశాధికారి కనుకుంట్ల రవికుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సల్లా జనార్దన్, ఉపాధ్యక్షుడు ఆకుల దుర్గయ్య, కోశాధికారి మిరుకుల మనోహర్ తెలిపారు.



46 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న హనుమాన్ భజన మండలి సభ్యులు

మట్టి గ
జై

'ఎకో' గణపతికి అపూర్వ స్పంద



గట్ల సురేందర్, నీరజ, ఏటూరునాగారం



ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్నబోయినపల్లి

ఎస్.రమ్య, హంటర్





కుంటమల్ల ఈశ్వర్, పవన్‌కుమార్, హన్మకొండ



జి. బాలకృష్ణుడు, వెంకటాపురం, భద్రాచలం

పి.రాజేశ్, నర్సంపేట, వరంగల్ రూరల్





ఆడెపు ప్రసన్న, దేవగిరిపట్నం, ములుగు



కుసుమ రాజేశ్, పెద్దపెండ్యాల



సిరిమళ్ల సాకేత,
మడికొండ, వరంగల్ అర్బన్



దీపక్, కౌశిక్ అండ్ ఫ్రెండ్స్,



కె.వంశీకృష్ణ,
వడ్డేపల్లి, హన్మకొండ



మౌనిక, సరస్వతినగర్,
గోపాలపురం, హన్మకొండ



మౌనిక,
పాపయ్యపేట్ చమన్, వరంగల్



నిఖిల్,
కాజీపేట, వరంగల్



యు.అశోక్, తొర్రూరు,
మహబూబాబాద్



తాళ్ల రాకేష్, అనంతారం,
మహబూబాబాద్

రోడ్, హన్మకొండ





సూరం రాజు, దేవన్నపేట, హసన్‌పర్తి మండలం



తోట రజిత సతీశ్‌కుమార్ , రంగశాయిపేట, వరంగల్

ణపతికే..

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలోని ప్రజలు చాలా మట్టి గణపతికే జై కొట్టారు. ముఖ్యంగా తమ తమ ఇళ్లల్లో ఈసారి మట్టి బొమ్మలనే ప్రతిష్ఠించారు. ఎకో ఫ్రెండ్లీ గణేష్‌కు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు.

కొండ శ్రీనివాస్, వీవర్స్ కాలనీ, జనగామ





కె.సాయికుమార్, తిరుమలగిరి, రేగొండ



జనగామ : మట్టి గణపతితో చిన్నారులు



ఎ. సాత్విక్, కమలాపురం, ములుగు



వద్దేపల్లి భాస్కర్‌రావు, పరిమళ కాలనీ, హన్మకొండ



పోచమ్మమైదాన్, వరంగల్



జి.అగస్త్య, విద్యానగర్ కాలనీ, హన్మకొండ



విష్ణుచందర్, గీసుకొండ, వరంగల్ రూరల్



పవన్‌కుమార్, కట్కూర్, బచ్చన్నపేట



కొత్తపల్లి విశాల్, బచ్చన్నపేట, జనగామ



ఎం.ప్రకాశ్, కొత్తపేట, మహబూబాబాద్



పి.చంద్రశేఖర్, నాంచారి మడూరు, తొర్రూరు, మహబూబాబాద్



పున్నం తరుణ్, నర్సింహులగూడెం, నెల్లికుదురు, మహబూబాబాద్

ఔషధ గణపతి నమోస్తుతే..

గణేశుడి పూజలో విశేషమైంది పత్రిపూజ. సహజంగా దొరికే ఏక వింశతి(21) రకాల పత్రాలతో అర్చించడం ఆనవాయితీ. ఇవన్నీ మన ఆరోగ్యాన్ని పరిరక్షించే అపురూప పత్రాలు. ప్రకృతిలో ఇవి ఎంతో ముఖ్యమైనవి.

- హన్మకొండ కల్చరల్, కొత్తగూడ




మాచీ పత్రం



వాడుక భాషలో చేమంతి, శాస్త్రీయంగా ఆర్టిమీసీయా వల్గారిస్ అంటారు. ఉదర కోశ వ్యాధులకు, తలనొప్పి నివారణకు ఉపయోగిస్తారు.

అపామార్గ పత్రం



వాడుకలో ఉత్తరేణి అని, శాస్త్రీయంగా అఖిరాంథస్ ఆస్పెరా అంటారు. ఈ మొక్క వేళ్లతో దంత ధావనం చేస్తే పండ్లు మెరవడమే కాక దంత సమస్యలు ఉండవు.

దూర్వార పత్రం



వాడుకభాషలో గరిక పత్రం, శాస్త్రీయంగా సైనోడాన్ డా క్టిలిన్ అని పిలుస్తారు. పశువులకు ఆహా రం, క్రిమి సంహారిణిగా ఉపయోగిస్తారు.

కరవీర పత్రం



వాడుకభాషలో గన్నేరు, శాస్త్రీయంగా నీరియం ఇండికమ్ అంటారు. కుష్టు వ్యాధి నివారణలో శ్రేష్ఠమైనది. కాయలు విషపూరితమైనవిగా భావిస్తారు.

అర్క పత్రం




వాడుకభాషలో జిల్లేడు, శాస్త్రీయంగా కెలోట్రా పిస్ ప్రొసెరా అంటా రు. ఈ పత్రాలను తలపై ఉంచుకుని స్నా నం చేస్తే జలుబు, పడిశం తగ్గిపోతాయి.

మరువక పత్రం



శాస్త్రీయంగా ఓరిగానం మేజరానా అంటారు. దీన్ని పూలతో మాలలు అల్లేందుకు వాడుతారు. దీన్ని నుంచి తీసే నూనె కీళ్ల నొప్పుల నివారణకు ఉపయోగిస్తారు.

సింధూర పత్రం



వాడుకలో వావిలాకు అని, క్లనేవిటెక్స్ నెగొండ అంటారు. ఈ పత్రాలను తల కింద పెట్టుకుని నిద్రిస్తే.. తలనొప్పి, సైనసైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

శమీ పత్రం



జమ్మి చెట్టును శాస్త్రీయంగా ప్రోసోపిస్ సినరేరియా అంటారు. ఔషధ లక్షణాల కారణంగా అజ్ఞాత వాసంలో పాండవుల ఆయుధాలు తుప్పు పట్టకుండా ఉన్నాయంటారు.

దామిడీ పత్రం



దానిమ్మను ప్యూనిక గ్రనేటమ్ అంటారు. రక్త స్రావాన్ని నియంత్రిస్తుంది. జీర్ణకోశ వ్యాధులు, నోటిపూతకు మందుగా పని చేస్తుంది.

తులసీ పత్రం



శాస్త్రీయ పరిభాషలో అసిమం సాంక్టమ్ అంటారు. సర్వరోగ నివారిణి, రక్త స్రావాన్ని నియంత్రిస్తుంది. అతిసార, కడుపులు నులి పురుగుల నివారణలో ప్రభావం చూపుతుంది.

బ్రుహతీ పత్రం



వాడుకభాషలో నేలమునగాకు, శాస్త్రీయంగా సొలానం ఇండికమ్ అంటారు. క్షయ, ఉబ్బసం, దగ్గు, మల బద్దకం నివారణలో వాడుతారు.

బిల్వ పత్రం




వాడుక భాషలో మారేడు పత్రం, శాస్త్రీయంగా ఏజిల్ మార్మలిస్ అంటారు. శివుడికి అత్యంత ప్రీతినిచ్చే ఈ పత్రాన్ని అతిసార నివారణలో ఉపయోగిస్తారు.

ఉమ్మెత్తపత్రం



శాస్త్రీయ పదం దతూరమెటల్. ప్రధానంగా ఉబ్బసం వ్యాధి నివారణలో ఉపయోగిస్తారు.

విష్ణుక్రాంత



శాస్త్రీయం కన్వాల్యులస్ ప్లూరికల్స్ అంటారు. ఈ పత్రాల కషాయంతో విద్యార్థుల్లో ధారణ, జ్ఞాపకశక్తి ఇనుమడిస్తాయి.

చూత పత్రం



వాడుక పేరు మామిడాకు. మాంజిఫెరా ఇండిక. అన్ని శుభకార్యాలకు ఉపయోగిస్తారు. గుండెల్లో మంట, అతిసార వ్యాధిని అరికడుతుంది.

దేవదారు పత్రం



సాలవృక్షంగా పిలుచుకునే దీన్ని శాస్త్రీయంగా సిడ్రస్ డియోడర అంటారు. పత్రాలతో కాచిన నూనె కళ్లకు చలువ చేసే లక్షణం ఉంటుంది.

బదరీ పత్రం



వాడుక భాషలో రేగుపత్రం, శాస్త్రీయంగా జిజిఫస్ జుజుబ అంటారు. గాయాలు, పుండ్లు మాన్పించే లక్షణం ఉంటుంది.

అశ్వత్థ పత్రం



రావి చెట్టును శాస్త్రీయంగా ఫైకస్ రెలిజియోస అంటారు. గర్భస్థ దోషాల నివారణకు, అస్తమా వంటి శ్వాసకోశ సంబంధ రోగాల నివారణలో ఉపయోగిస్తారు.

అర్జున పత్రం



వాడుకబాషలో మద్ది, శాస్త్రీయంగా టెర్మినేలియా అర్జున అంటారు. కఫం, పిత్తం, వాతం వంటి త్రిదోషాల నివారణలో ఉపయోగిస్తారు.



జాజి పత్రం

శాస్త్రీయభాషలో జాస్మినం గ్రాండినోరమ్. సుగంధ తైలాలకు మంచి గిరాకీ ఉంది.

గండకీ పత్రం

దేవకాంచనం.. లత దుర్వా అంటారు. చర్మ వ్యాధులకు, కడుపులో పురుగుల నివారణకు మంచి ఔషధంగా పనిచేస్తుంది.

సై అంటే సై

- రసాభాసగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల ఘర్షణ
- వ్యక్తిగత విమర్శలకు దిగిన నాయకులు
- ఇరువర్గాలను బుజ్జగించిన పోలీసులు
- పరిస్థితిని సమీక్షించిన భూపాలపల్లి ఎస్పీ భాస్కరన్

భూపాలపల్లి/కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా సాగింది. జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధ్యక్షతన శనివారం పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసే వరకు ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది. ప్రతీసారి పోలీసులు జోక్యం చేసుకొని బుజ్జగించడం, ఇరువర్గాల చుట్టూ పోలీసు అధికారులు, సిబ్బంది వలయంలా ఉండడంతో గొడవలు సద్దుమణిగాయి.

విమర్శలు.. ఘర్షణలు..

ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం కాగానే సీఈ నల్లా వెంకటేశ్వర్లు ప్రాజెక్టు ప్రయోజనాలు, స్థితిగతులను వివరించారు. అనంతరం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, జీవనోపాధి లభిస్తుందని, రైతులు రెండు పంటలు పండించుకోవచ్చన్నారు. కులవృత్తులకు చేయూత లభిస్తుందని తెలిపారు. తన అభిప్రాయం తెలిపిన అనంతరం సమావేశ మందిరం నుంచి హడావుడిగా వెళ్లిపోయారు. తరువాత పలువురు రైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను చెప్పారు. అనంతరం మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన అభిప్రాయాలను తెలుపుతుండగా టీఆర్ఎస్ నాయకులు పదేపదే నినాదాలు చేస్తూ అడ్డు తగిలారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రతి నినాదాలు చేస్తూ ముందుకు వచ్చేందుకు



ఆందోళనకారులను అడ్డుకుంటున్న ప్రత్యేక పోలీసు బలగాలు

ప్రయత్నించారు. ఇరువర్గాలను పోలీసులు బుజ్జగించడంతో గొడవ సద్దుమణిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మహముత్తారం జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డి మాజీమంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. గత ప్రభుత్వాల తీరును విమర్శిస్తూ తెలంగాణ ఉద్యమం నాటి సంఘటనలను సైతం ప్రస్తావించారు. ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో టీఆర్ఎస్ వర్గీయులు ఇలా మాట్లాడటమేంటని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహానికి లోనవుతూ అధికారులను నిలదేసేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని శతవిధాలా ప్రయత్నించి నచ్చజెప్పి కూర్చోబెట్టారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతున్న సమయంలో రెండుసార్లు మైక్ కనెక్షన్‌ను తొలగించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అభిప్రాయం తెలపడానికి నిర్దేషిత సమయం కేటాయించడం సరికాదని కలెక్టర్ మురళితో అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం



రైతులను తనిఖీచేసి లోపలికి పంపిస్తున్న పోలీసులు

మహదేవ్‌పూర్ మండలాధ్యక్షురాలు గీతాబాయి మాట్లాడుతున్న సమయంలో మహిళా పోలీసు సిబ్బంది అడ్డుకోవడంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహించారు.

అధికారుల తీరుపై విమర్శలు..

ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన జిల్లా అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలకు దిగడం, గత ప్రభుత్వాల తీరును ఎండగట్టడం, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నప్పుడు అడ్డుకున్నారు. కొందరు నాయకులు ఏకంగా పరుష పదజాలం వాడారు. అయినప్పటికీ అధికారులు మౌనం పాటించడంపై విమర్శలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణను ఒక చిన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఆలస్యంగా వచ్చిన భూనిర్వాసితులు, రైతులకు కూర్చీ కాదు కదా నిలబడేందుకు స్థలం కూడా లేదు. దీంతో కొందరు భారీవర్షంలో తడుస్తూ బయట నిలబడగా, మరికొందరు ప్రారంభంలోనే వెనుదిరిగారు. తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తామని చీటీలు అందించిన వారిని సీరియల్ ప్రాతిపధికన పిలవకుండా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడంపై విమర్శలు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ రీజినల్ కార్యాలయ ఇంజనీర్ సురేష్‌బాబు, కాళేశ్వరం, అన్నారం బ్యారేజీ ఈఈలు ఓంకార్‌సింగ్, మల్లికార్జున్ ప్రసాద్, డీఈఈలు సూర్యప్రకావ్, ప్రకాష్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ప్రాజెక్టు ఫ్యాకల్టీ రాహుల్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సక్సెస్..!

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు. పరిస్థితిని జిల్లా ఎస్పీ ఆర్ భాస్కరన్ స్వయంగా పర్యవేక్షించారు. ముగ్గురు డీఎస్పీలు, సుమారు ఎనిమిది మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 250 మంది సిబ్బంది విధులు నిర్వర్తించారు. వివిధ పార్టీల నాయకులను బుజ్జగిస్తూ గొడవలు జరగకుండా చూసుకున్నారు. డ్రోన్ కెమెరా సహాయంతో పరిస్థితిని పరిశీలించారు.



పర్యవేక్షిస్తున్న ఎస్పీ భాస్కరన్

రేపు న్యాక్ బృందం రాక

- కేయూలో మూడురోజుల పాటు పర్యటన

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కమిటీ (న్యాక్)కమిటీ బృందం ఈనెల 28న రానుంది. ఈనెల 30వరకు క్యాంపస్‌లోని వివిధ విభాగాలను సందర్శించి బోధన, పరిశోధన, విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక వసతులను పరిశీలించనుంది. పూర్వ విద్యార్థులతోనూ, విద్యార్థులతోనూ, రిటైర్డ్ ప్రొఫెసర్లతో, టీచింగ్, నాన్‌టీచింగ్‌తోనూ వేర్వేరుగా సమావేశం కానుంది. న్యాక్ పీర్‌టీం రానుండటంతో యూనివర్సిటీఅధికారులు సర్వం సిద్ధం చేశారు. న్యాక్ కోసం కేయూ ముస్తాబైంది. రీ అక్రిడిటేషన్‌లో మంచి గ్రేడ్‌ను సాధించాలనే లక్ష్యంతో వీసీ ప్రొఫెసర్ ఆర్ సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కృష్ణమాచార్య కొన్ని రోజులుగా సమావేశాలు ఏర్పాటుచేసి టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులను సన్నద్ధం చేశారు.

బృందంలో ఏడుగురు సభ్యులు..

న్యాక్ పీర్‌కమిటీ బృందం చైర్ పర్సన్‌గా మధ్యప్రదేశ్‌లోని మహాత్మా గాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్, సభ్యులుగా మధ్యప్రదేశ్‌లోని దేవిఅహిల్య విశ్వవిద్యాలయ ఇండోర్, హెడ్ స్కైల్ ఆఫ్ సోషల్‌సైన్స్ డాక్టర్ కాన్హాయా అహుజా, రాజాస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హెడ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యూకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీ, డైరెక్టర్ పీజీస్కూల్ హ్యూమనిటీస్ డాక్టర్ ఏవి సింగ్ మాద్నావత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అవద్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ హెచ్ పి పాండే, చండీఘర్ యూనివర్సిటీలోని పంజాబ్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ సంజీవ్‌పూరి, న్యూఢిల్లీలోని ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫార్మకాలజీ విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ వై కె గుప్తా ఉన్నారు. ఈ టీం మెంబర్ల కోఆర్డినేటర్‌గా పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్‌అండ్ ఇంజనీరింగ్ విభాగం మాజీ డీన్ మాజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ గౌతమ్ సన్యాల్ వ్యవహరిస్తున్నారు. ఈ బృందం ఈనెల 27 సాయంత్రం హన్మకొండకు చేరుకుంటారు. ఈనెల 28 ఉదయం తొలుత యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ వీసీ ఆర్ సాయన్న యూనివర్సిటీ గురించి ప్రొఫైల్ ఓరల్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా న్యాక్ బృందానికి వివరిస్తారు. ఆ తరువాత ఆ టీం రెండు లేదా మూడు గ్రూప్‌లుగా విడిపోయి కేయూలోని అన్ని విభాగాలను పరిశీలించనుంది.

మనిషి గౌరవాన్ని పెంపొందించే దిశగా..

రాజ్యాంగం అమలు జరగాలి

టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

కేయూ క్యాంపస్: సమాజంలో ప్రతిఒక్కరికీ సమాన విలువలు దొరికే విధంగా సాధించుకునే లక్ష్యాలతో భారత రాజ్యాంగాన్ని రూపొం దించారని, మనిషికి గౌరవాన్ని పెంపొందించే దిశగానే రాజ్యాంగం అమలు జరగాల్సింటుందని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. శనివారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్ఓ)ఆధ్వర్యంలో హ్యూమన్ డిగ్నిటీ అనే అంశంపై కేయూలో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించుకునేందుకు మొదట సంబంధిత యూనివర్సిటీ అధికారులు అనుమతినిచ్చారు. ప్రొఫెసర్ కోదండరామ్ రావడంతో ఆ అనుమతిని రద్దు చేశారు. అప్పటికే ఇస్లామిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ బాధ్యులు కాన్ఫరెన్స్‌కు వచ్చారు. కోడండరామ్ వచ్చిన విషయం తెలుసుకొని ఆయన వెనుదిరుగుతుండగా పలువురు మీరు మాట్లాడాలన్నారు. దీంతో కేయూ ఆవరణలో ఉన్న చెట్టు కింద కోదండరామ్ మాట్లాడారు. భారత రాజ్యాంగం ఏ ఆలోచనలతో, ఏ లక్ష్యాల కోసం ఏర్పడిందనేది చర్చ జరిగినప్పుడు లక్ష్యాల ప్రకటన తీర్మాణాన్ని అప్పటి పీఎం జవహార్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారన్నారు. అందరు సమాన విలువలు పొందేలా అమలు పర్చుకునేలా సాధించుకోవటం మనందరి కర్తవ్యంగా భావించాలన్నారు. రాజ్యాంగం



మాట్లాడుతున్న కోదండరామ్

లో పేర్కొన్న విధంగా మనుషులపై సమాజ గౌరవం పెంపొందించేలా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు కాకపోయినా మరోరోజైనా హ్యూమన్ డిగ్నిటీపై సెమినార్‌ను విద్యార్థులు పెద్దఎత్తున ఏర్పాటుచేస్తారని ఆకాంక్షిస్తున్నానన్నారు. బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ తిరుణహరిశేషు మాట్లాడుతూ హ్యూమన్ డిగ్నిటీపై సదస్సు అనుమతి రద్దు చేయటం యూనివర్సిటీ అధికారులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేత నర్సింహారావు, ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షుడు లయాఖ్ ఆహ్మద్‌ఖాన్, న్యాయవాది అంబటి శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఇస్లామిక్ ఆర్గనైజేషన్ స్టూడెంట్స్ యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



మృతుడు వీరేందర్ (ఫైల్)

వెంకటాపురం(ఎం): మండలంలోని రామాంజాపూర్ పరిధిలో గల చెంచుకాలనీకి చెందిన గాదె వీరేందర్ (34) అనే రైతు విద్యుత్ షాక్‌తో శనివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంచుకాలనీకి చెందిన వీరేందర్ శనివారం తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి మోటార్ వేసే క్రమంలో విద్యుదాఘతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడికి భార్య రోజా, కూతురు వైష్ణవి, కుమారుడు వికాస్ ఉన్నారు.

పీజీ కోర్సులో అడ్మిషన్ల ప్రక్రియ

కేయూ క్యాంపస్: కేయూ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పెషల్ కేటగిరీల విద్యార్థులకు శనివారం క్యాంపస్‌లోని అడ్మిషన్ల డైరెక్టరేట్‌లో అడ్మిషన్ల ప్రక్రిను నిర్వహించారు. 150 మందికిపైగా స్పెషల్ కేటగిరీల పీహెచ్‌సీ, స్పోర్ట్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేటగిరీలో విద్యార్థులు హాజరుకాగా అందులో అర్హులైన 64మందికి అడ్మిషన్లు కల్పించారు. ఈ ప్రక్రియలో కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొపెసర్ వి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కేయూ పీజీ తరగతులు ప్రారంభం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో పీజీ కోర్సుల ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు సీట్లు కేటాయింపు జరిగిన విషయం విధితమే. ఫీజు చెల్లించి అడ్మిషన్లు పొందే గడువు శనివారం సాయంత్రం ముగిసింది. కాకతీయ యూనివర్సిటీల్లో 32 పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన ఆయా విద్యార్థులకు ఈనెల 28నుంచి తరగతులు ప్రారంభమవుతాయని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తమ్ తెలిపారు. తాము ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విభాగాల కళాశాలల్లో తరగతులకు హాజరుకావాలని విద్యార్థులను కోరారు. కాగా, కేయూ పీజీకోర్సుల్లో మిగిలిపోయిన సీట్లకు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వె.వెంకయ్య రెండోదశ వెబ్ ఆప్షన్లకు త్వరలో తేదీలను త్వరలో వెల్లడించనున్నారు.



ఇంటర్వ్యూ

పేరు : ఎదుళ్ల కిశోర్‌కుమార్

హన్మకొండ ట్రాఫిక్ సీఐ

అంశం : ట్రాఫిక్ సమస్య-నియంత్రణ



హన్మకొండ చౌరస్తా: ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి హన్మకొండ ట్రాఫిక్ సీఐ శనివారం 'సాక్షి'తో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: ములుగు క్రాస్ రోడ్ నుంచి పోలీస్ హెడ్‌క్వార్టర్ వరకు అక్కడి నుంచి కేయూ జంక్షన్ వరకు డివైడర్ల ఎత్తును పెంచుతున్నాం.

ప్రశ్న: మెజారిటీ జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్నళ్లు పని చేస్తున్నాయా?

జవాబు: కొన్ని జంక్షన్లలో సిగ్నళ్లు పనిచేయడం లేదు. వీటి మరమ్మతుల కోసం ఏసీపీ సురేంద్రనాథ్ ఉన్నప్పుడే ప్రతిపాదనలు పంపించాం. అందులో భాగంగా త్వరలో మొదటిదశలో 20 జంక్షన్లలో సిగ్నళ్ల రిపేర్ పనులు ప్రారంభించనున్నాం.

ప్రశ్న: సిబ్బంది పనితీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు?

జవాబు: ప్రధాన జంక్షన్లలో ఇద్దరికి మించి సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాం. వారి పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతూనే ఉంటుంది. కొన్నిచోట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. నిఘా పెంచి పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: నిబంధనలు పాటించని వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: సగానికి పైగా ప్రమాదాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయి. అందుకే కొన్ని ప్రధాన జంక్షన్లలో వన్‌వేను ఏర్పాటు చేశాం. మా ఎస్సైలు పలు సెంటర్లలో ఉండి నిబంధనలు పాటించని వాహనాలకు జరిమానాలు విధించడంతో పాటు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. వాహనపేపర్లు, హెల్మెట్ తప్పనిసరిగా కలిగిఉండాలి. లేదంటే ఆర్టీఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం.

ఇంటింటికి నల్లానీరు ఇవ్వాలి

హన్మకొండ అర్బన్: మిషన్ భగీరధ పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా తాగునీరు అందించాలని, అందుకోసం తగిన విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ సర్క్యూట్ అతిధి గృహంలో పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.

రైల్వే డాక్టర్ నిరంజన్‌కు అభినందనలు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ఆస్పత్రి సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిరంజన్‌రావును శనివారం కాజీపేట రైల్వే సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రైల్వే డాక్టర్ నిరంజన్‌కు ఇటీవల పదోన్నతి లభించగా రైల్వే రిటైర్డ్ పెన్షనర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు, రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు కొత్త మురళీ, చింత తిరుపతి, జిట్టా రాజలింగం, పాక ఓంప్రకాష్, సీహెచ్.కొమ్మాలు, డి.రాజేశ్వర్‌రావు, సమ్మయ్య, టి.కుమారస్వామి, నిజాముద్దీన్ నిరంజన్‌కు అభినందనలు తెలిపారు.

మండల్ సిఫారస్ మేరకే ఓబీసీల రిజర్వేషన్లు

విద్యారణ్యపురి: బిందేశ్వరీ ప్రసాద్‌మండల్ సిఫారసుల మేరకే దేశవ్యాప్తంగా విద్యా ఉద్యోగాలలో ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించబడ్డాయని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరిశేషు అభిప్రాయపడ్డారు. మండల్ 99వ జయంతిని పురస్కరించుకొని హన్మకొండలోని శనివారం అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ విద్యార్థిసేన ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో బలహీన వర్గాల అభివృద్ధికి మండల్ తన కమిషన్ రిపోర్టు 48 సిఫారస్‌లు చేసినప్పటికీ ప్రభుత్వం మాత్రం రెండు మూడు సిఫారస్‌లను మాత్రమే అమలులోకి తీసుకొచ్చిందన్నారు. మండల్ కమిషన్ సిఫారస్‌లను అమలుపర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి పవన్, అడ్లూరి గౌతమ్, నెమలి రఘు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్..



మాతృశ్రీ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రజనీరెడ్డి, కళాశాల సెక్రటరీ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ రవినాయక్, అధ్యాపకులు రమేష్, శోభన్ నాయక్, సత్యనారాయణ, దేవేందర్‌రెడ్డి, వెంకటేష్, శివ, రాధిక, వనిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు. - భీమారం

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు



మడికొండ: ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో..



కాజీపేట అర్బన్: డీజిల్‌కాలనీలో..

పూజల్లో పాల్గొన్న భక్తులు

హసన్‌పర్తి: గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడల్లో గణనాథులు కొలువుదీరారు. వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

డీజిల్‌కాలనీలో..

కాజీపేట అర్బన్: 38వ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం, శ్రీ మల్లి కార్జున స్వామిదేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గుడిశివరామక్రిష్ణ, మార్తి వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

మడికొండలో..

మడికొండ: గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని కాజీపేట మండలంలోని మడికొండ, తరాలపల్లి, కడిపికొండ, భట్టుపల్లి, రాంపూర్ తదితర గ్రామాలలో వాడవాడల్లో గణపతి విగ్రహాలు వెలిశాయి. బాపూజీనగర్, డీజిల్‌కాలని, మడికొండలోని ఘన యూత్, అంబేద్కర్ యువజన సంఘం, వినాయకనగర్, ఎస్సీ బీసీ కాలని, లిటిల్‌స్టార్, ప్రియదర్శిణి, కౌండిన్య, యూత్ సభ్యులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. 33వ డివిజన్ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ మెట్టురామన్న కాలనీ-3లో పూజలో పాల్గొన్నారు.

కాజీపేటలో..

కాజీపేట: వడ్డేపల్లిలో శుక్రవారం రాత్రి కార్పొరేటర్ మిడిదొడ్డి స్వప్న వినాయక నవరాత్రోత్సవాలను ప్రారంభించారు. గణేష్ మండలి సభ్యులచే ఏర్పాటుచేసిన గణపతికి భక్తులతో కలిసి ప్రత్యేకపూజలు చేశా రు. ఈ పూజల్లో మిడిదొడ్డి రవి, శ్రీనివాస్, శాంతకుమార్, సంపత్, రాజు, శివలు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

జులైవాడ: మట్టివిగ్రహాలు పూజిస్తేనే శ్రేష్టమని విజయసంకల్ప్ సోషల్ సర్వీస్ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం పోస్టల్‌కాలనీలోని కార్యాలయంలో కాలనీవాసులు, పిల్లలకు మట్టివిగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించారు.

రవికుమార్‌ను కలిసిన ఆటో యూనియన్ నాయకులు

మడికొండ: తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్‌కు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్‌గా ఎంపికై న సందర్భంగా మడికొండ తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు, జిల్లా తాడు ముఖ్య సలహాదారుడు బైరి కొంరయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 53వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొంరయ్య, మద్దెల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్‌గా నియమితులైన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుడిమళ్ల రవికుమార్‌ను పలువురు టీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి రజనీకుమార్, డైరెక్టర్ బయ్యగాని సదానందం, మాజీ సర్పంచ్ చుంచు రవి, టీఆర్ఎస్ 56వ డివిజన్ ఉపాధ్యక్షుడు జన్ను కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు ఆదర్శనీయం

కాజీపేట అర్బన్: నేటి తరానికి మధర్‌థెరిస్సా సేవలు ఆదర్శనీయమని స్ఫూర్తి స్వచ్ఛంధ సంస్థ ప్రధాన కార్యదర్శి మోటె చిరంజీవి తెలిపారు. హన్మకొండ కిషన్‌పురలోని గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం మధర్‌థెరిస్సా జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాదవ్, డైరెక్టర్ శ్రీధర్, అధ్యాపకులు రమేష్, రాజు, శేఖర్, లక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో..

కాజీపేట: సామాజిక సేవకురాలు మదర్‌థెరిస్సా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం క్రైస్తవులు హర్షం వ్యకం చేస్తూ భారీ ప్రదర్శణ నిర్వహించారు. కేథ్రిడల్ చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం పుర వీధుల మీదుగా మదర్‌థెరిస్సా విగ్రహం వరకు ర్యాలీగా చేరుకున్నారు. కార్యక్రమంలో ఫాదర్ సుభాష్, కెథ్రిడల్ చర్చి విచారణ కమిటీ అధ్యక్షుడు డి.మర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.రాజ్‌మోహన్‌రావు, బొక్క దయాసాగర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

గిరిజనుల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి తండాకు మౌళికవసతులు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కేయూ ట్రైబల్ స్టూడెంట్స్ జేఏసీ అసోసియేషన్ బాధ్యులు శనివారం యూనివర్సిటీకి వచ్చిన టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్‌కు వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

కాజీపేట: శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన కాజీపేట బ్రిడ్జిపై జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. కాజీపేట వైపు వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని తప్పించబోయి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగిందనే సమాచారం అందడంతో ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడిని నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడి వివరాలు తెలియాల్సి ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

కేయూ విద్యా కళాశాలలో హరితహారం

కేయూ క్యాంపస్: కేయూలోని విద్యాకళాశాల ఆవరణలో శనివారం హరితహారం నిర్వహించారు. ఆ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.రవీందర్‌రెడ్డి, అధ్యాపకులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆర్ విజయలత, డాక్టర్ రావుల కృష్ణ, డాక్టర్ రణధీర్,డాక్టర్ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో గల ప్రతాపరుద్ర ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు శనివారం ఆటోడ్రైవర్ కుటుబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆటోడ్రైవర్ జి.ఎస్.జయరాజ్ అనారోగ్యంతో గత శనివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ కుటుంబానికి ఆటో యూనియన్ నాయకులు రూ.33,600లు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల వెంకటేష్, నన్నబోయిన రాజు, కోశాధికారి ఎండి.నసీరుద్దీన్, ముఖ్య సలహాదారుడు పాలడుగుల సుధాకర్ కమిటీ సభ్యులు, ఆటోడ్రైవర్స్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాల జోలికి వస్తే కఠినచర్యలు

కాజీపేట: శ్మశాననాటిక స్థలాలను ఆక్రమించడానికి ప్రయత్నిస్తే కఠినచర్యలు తప్పవని కాజీపేట తహసీల్దార్ రవీందర్ హెచ్చరించారు. శనివారం సోమిడి శివారులోని ఊర చెరువు కట్ట కింద ఉన్న శ్మశానవాటిక స్థలం వివాదంగా మారడంతో రెవెన్యూ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత వెంటనే మరోమారు స్థలాన్ని సర్వే చేయించి హద్దులు నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానికులతో పాటు టీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు.

సాక్షి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

‘ప్లానింగ్ అండ్ ద పూర్’ గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.





మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో ‘లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)’ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. ‘బాంబే ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. ‘దీర్ఘదర్శి ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహారణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ''Planned Economy of India''ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. ‘ప్లానింగ్ అండ్ ద పూర్’ అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. ‘కిసాన్ క్రెడిట్ కార్డ్’ పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. ‘వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది’ అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK POs, Clerks Special
Also useful for **Groups** *& Other Exams*

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28^{th} marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు- ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.


అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు - వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు-రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు-రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు-సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు-సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



ప్రతి మండలంలో రెండు ఆదర్శ గ్రామాలు

- వాటిని గంగదేవిపల్లి మాదిరిగా తీర్చిదిద్దాలి
- సత్వరం ప్రతిపాదనలు పంపించాలి
- కలెక్టర్ అమ్రపాలి కాట



మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన డీఎఫ్ఓ, జేసీ (ఇన్‌సెట్‌లో) హాజరైన వివిధ శాఖల అధికారులు

హన్మకొండ అర్బన్: ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి మరో గంగదేవిపల్లి మాదిరిగా తీర్చిదిద్దాలని అర్బన్ కలెక్టర్ అమ్రపాలి కాట అన్నారు. శనివారం కలెక్టరేట్ ఈవీఎం గోదాం భవనంలో సంసద్ ఆదర్శ గ్రామ్ యోజనతోపాటు ఇతర పథకాల అమలుపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయడానికి మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల వివరాలతో సత్వరం కలెక్టరేట్‌కు ఎంపీడీఓలు ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, ధర్మసాగర్, హసన్‌పర్తి, హన్మకొండ మండలాల పరిధిలో గ్రామాలు ఎంపిక చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సంసద్ గ్రామ యోజనపై అధికారులకు పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

హరితహారం లక్ష్యం పూర్తి చేయాలి..

హరితహారం లక్ష్యాలు శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా కుడా ఆధ్వర్యంలో హరితహారం మరింత సమర్థవంతంగా చేపట్టాలన్నారు. నర్సరీల్లోని మొక్కలు ఎంపీడీఓలకు అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అర్హులకు పంపిణీ చేసే విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఎంపీడీఓలు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అప్రమత్తంగా, చురుకుగా వ్యవహారించి లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. జేసీ దయానంద్, డీఎఫ్ఓ అర్పన, డీఆర్‌డీఓ రాము, అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు

- జిల్లాల్లో గోదాంల గుర్తింపు పూర్తి
- అర్బన్, రూరల్ కలెక్టర్లు అమ్రపాలి, పాటిల్
- వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన సీఎస్ ఎస్పీ. సింగ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అర్బన్, రూరల్ కలెక్టర్లు, జేసీలు, కమిషనర్

హన్మకొండ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బతుకమ్మ పండక్కి అర్హులైన మహిళలకు చీరలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామని వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల కలెక్టర్లు అమ్రపాలి కాట, ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. బతుకమ్మ చీరల పంపిణీపై శనివారం కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి సీఎస్ ఎస్పీ.సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చీరలను సెప్టెంబర్ 15 నాటికి జిల్లాలకు పంపిస్తామని, 18, 19, 20 తేదీల్లో పంపిణీ పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రాల్లో కేటాయించిన గోదాంల వివరాలు సత్వరం పంపించాలని చెప్పారు. అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి కాట మాట్లాడుతూ జిల్లాలో ఎఫ్ఎస్ కార్డుల సమాచారం ప్రకారం మొత్తం 3.20లక్షల మంది మహిళలను అర్హులుగా గుర్తించామని, వీరిలో నగరంలోనే సుమారు 2లక్షల మందికి పైగా ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం, గ్రామాల్లో గోదాంల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 2.59లక్షల మంది మహిళలన అర్హులుగా గుర్తించామని, చీరల పంపిణీ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అర్బన్ కలెక్టరేట్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీలు దయానంద్, హరిత, కమిషనర్ శృతి ఓజా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

29న జాతీయ క్రీడా దినోత్సవం

వరంగల్ స్పోర్ట్స్: అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు దివంగత మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ అర్బన్ డీవైఎస్ఓ ఎస్.ధనలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండలోని జేఎన్ఎస్‌లో షటిల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్స్, అండర్-14 హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ 100, 800ల మీటర్ల పరుగు, జిమ్నాస్టిక్స్ సబ్ జూనియర్స్, హాకీ క్రీడల్లో బాలబాలికలకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల బాలబాలికలు 29న ఉదయం జేఎన్ఎస్‌లో హాజరై సంబందిత క్రీడలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

పదోన్నతుల రివర్షన్‌ను ఉపసంహరించుకోవాలి

టీఎస్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ధర్నా



ఎన్‌పీడీసీఎల్ ఎదుట ధర్నా చేస్తున్న ఇంజనీర్లు

నయీంనగర్: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో ఇంజనీర్లకు కల్పించిన పదోన్నతులను రివర్షన్ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్‌పీడీసీఎల్ కంపనీ ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్, ఉపాధ్యక్షుడు తిరుమల్‌రావులు డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ నక్కలగుట్టలోని ఎన్‌పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో తెలంగాణ విద్యుత్ ఇంజనీర్లకు పదోన్నతులను కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రాకు చెందిన ఇంజనీర్లు కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విద్యుత్ సంస్థల యజమాన్యాలు తెలంగాణ ఇంజనీర్లకు కల్పించే పదోన్నతులను ఉపసంహరించుకోవాలనే ఆలోచనలో ఉన్నాయన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇంజనీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సామ్యానాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఇంజనీర్లకు రివర్షన్ చేయాలనే ఆలోచనను విద్యుత్ సంస్థలు ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీర్లు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

327 యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్



సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న శ్రీధర్

న్యూశాయంపేట: ఎన్‌పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ పల్లా రవీందర్‌రెడ్డి భవన్‌లో ఎన్‌పీడీసీఎల్‌లో పనిచేస్తున్న సుమారు వెయ్యి మంది అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కార్మికులను విలీన ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలన్నారు. వైద్య సదుపాయం, ఈపీఎఫ్ సౌకర్యంతోపాటు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిల్ కార్యాలయాల ఎదుట ర్యాలీలు, ధర్నాలు, 22న విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. అంతకుముందు భవన్ నుంచి విద్యుత్ భవన్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి సీఎండీకి వినతి పత్రాన్ని అందించారు. యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎం.శ్రీనివాస్‌రావు, పి.రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, నీలం ఐలేష్, సీహెచ్ నరేందర్‌రెడ్డి, ఎం.పరమేశ్వర్, సదయ్య లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

‘సాక్షి’ మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

హన్మకొండ చౌరస్తా: ‘సాక్షి’ మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

సిద్ధేశ్వరాలయంలో దీపోత్సవం



దీపాలంకరణలో లక్ష్మీగణపతి

కాజీపేట అర్బన్: హన్మకొండ హంటర్‌రోడ్డులోని చారిత్రాత్మక సిద్ధేశ్వరాలయంలో వినాయకచవితి సందర్భంగా లక్ష్మీగణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు ఆలయ అర్చకులు సిద్ధేశుని రవికుమార్, మధుకుమార్, సురేష్‌కుమార్‌లు తెలిపారు. వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష్మిగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి 27 దీపాలతో దీపోత్సవం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించినట్లు తెలిపారు.

కేటీపీపీలో నిలిచిన విద్యుదుత్పత్తి

గణపురం: మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలోని మొదటి దశ 500 మెగావాట్లలో శనివారం రాత్రి విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. ప్రధాన ప్లాంటులోని బాయిలర్ ట్యూబ్ లీకేజీ కావడంతో విద్యుదుత్పత్తి నిలిచి పోయినట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. మరమ్మతు పనులు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి పుఃనప్రారంభిస్తామని వారు తెలిపారు.

- తీర్మానం నిలిపివేయాలని జేఏసీ విన్నపం
- పరిశీలించిన తర్వాత నిర్ణయం: కమిషనర్ శ్రుతిఓజా

సరెండర్‌పై సస్పెన్స్

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్‌లో ముగ్గురు అధికారులు, ముగ్గురు ఉద్యోగుల సరెండర్ వ్యవహారంపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. విధుల్లో నిర్లక్ష్యం, కార్పొరేటర్లకు కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ పలువురు అధికారులను సరెండర్ చేస్తూ ఈనెల 24న పాలకవర్గం కౌన్సిల్ తీర్మానం చేసిన విషయం తెలిసిందే. టేబుల్ ఎజెండాగా తీసుకుని చేసిన తీర్మానం గ్రేటర్ అధికార, ఉద్యోగ వర్గాలను కుదిపేస్తోంది. సరెండర్‌కు గురైన అడిషనల్ కమిషనర్ షాహిద్‌మసూద్ మక్కా పర్యటనలో ఉండగా, డిప్యూటీ కమిషనర్ ఇంద్రసేనారెడ్డి సెలవుల్లో ఉన్నారు. గౌరవం ఇవ్వడం లేదని ఆరోపించిన కార్పొరేటర్లకు సిటీ ప్లానర్ చంద్రిక.. కౌన్సిల్ సమావేశంలోనే సారీ చెప్పిన విషయం తెలిసిందే. ఇకపోతే అకౌంటెంట్ జాకీర్‌హుస్సేన్‌ను సరెండర్ చేసేందుకు వీలు లేదు. ఇంకా ఏఈ భాస్కర్‌రావు, టీపీఎస్ బషీర్ ఉన్నారు. కౌన్సిల్ సమావేశం పూర్తయిన మర్నాడు వినాయక చవితి కావడంతో కార్యాలయానికి సెలవు. శనివారం గ్రేటర్ ఇన్‌చార్జి సెక్రటరీ బ్రహ్మయ్య వ్యక్తిగత సెలవులో ఉన్నారు. ఈ నేపథ్యంలో సరెండర్ వ్యవహారంపై స్పష్టత రాలేదు. కౌన్సిల్ తీర్మానం చేసినందున తప్పని సరిగా అధికారులు, ఉద్యోగులను సరెండర్ చేయాల్సి ఉంటుంది. తీర్మాన పత్రంలో పేర్కొన్న అంశాలను పరిశీలించిన తర్వాత 'సరెండర్'పై ప్రకటన చేస్తానని కమిషనర్ శ్రుతిఓజా పేర్కొన్నారు. మరోవైపు గ్రేటర్ పాలక వర్గం పెద్దలు, కార్పొరేటర్లు మాత్రం సరెండర్ తీర్మానం అమలు కావాల్సిందేనని స్పష్టం చేస్తుండగా.. గ్రేటర్ జేఏసీ నాయకులు మాత్రం పునఃపరిశీలించాలని కోరుతున్నారు. కాగా నగర పాలక సంస్థ.. 'గ్రేటర్' హోదా పెరిగింది. కానీ అధికారులు, ఉద్యోగుల సంఖ్య పెరగలేదు. ఈ నేపథ్యంలో అధికారులు, ఉద్యోగుల సరెండర్‌తో.. గ్రేటర్ వరంగల్‌కు వచ్చే అధికారులు, ఉద్యోగులు వెనుకంజ వేసే అవకాశాలున్నాయి. అంతేకాకుండా గ్రేటర్ వరంగల్‌కు కీలక ప్రాజెక్టులు దక్కాయి. ఈ క్రమంలో సరెండర్ వ్యవహారం గ్రేటర్ వరంగల్‌కు సవాల్‌గా మారింది.



గ్రేటర్ కమిషనర్ శ్రుతిఓజాకు వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

కమిషనర్‌కు జేఏసీ నేతల వినతి..

కౌన్సిల్ సమావేశంలో ముగ్గురు అధికారులు, ముగ్గురు ఉద్యోగులను సరైన కారణాలు లేకుండా ప్రభుత్వానికి సరెండర్ చేయాలనే నిర్ణయం సరికాదని గ్రేటర్ ది జాయింట్ కౌన్సిల్ ఆఫ్ మునిసిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్(జేఏసీ) నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు జేఏసీ గౌరవ అధ్యక్షుడు శాంతి కుమార్, అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ధర్మరాజు, వర్కింగ్ అధ్యక్షుడు శంకర్, శ్రీనివాస్ శనివారం కమిషనర్ శ్రుతిఓజాను కలిసి వినతిపత్రం అందజేసి, సరెండర్‌తో ఉద్యోగుల్లో అభద్రతాభావం నెలకొంటుందని పేర్కొన్నారు.

GREATER WARANGAL
సాక్షి గ్రేటర్ వరంగల్ I
ఆదివారం 27-8-2017 www.sakshi.com

హద్దులు నిర్ణయించడంలో ఉదాసీనత..



లక్ష్మీగణపతి కాలనీలో అసంపూర్తిగా ఉన్న బాక్స్ డ్రెయిన్

నగరంలోని నాలాల హద్దులను నిర్ణయించడంలో అధికారుల ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో ఆక్రమణలకు అడ్డులేకుండా పోతోంది. నగరంలోని నాలాలు.. వాటి వరద ఉధృతి.. 20 మీటర్ల నుంచి 40 మీటర్ల వరకు ఉన్నాయి. కానీ ప్రస్తుతం ఉన్న నాలాలు 20 నుంచి 30 ఫీట్లకే పరిమితమయ్యాయి. నగరాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.వందల కోట్లు కేటాయిస్తున్నా.. నాలాలకు హద్దులు ఏర్పాటు చేసేందుకు గ్రైడ్‌వాల్స్ నిర్మించాలన్న ధ్యాస పాలకులకు లేకుండాపోయింది. నగరంలో ఉన్న మురుగుకాల్వలు కూల్చి మళ్లీ నిర్మిస్తున్నారే తప్ప నాలాల హద్దు జోలికిపోవడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న నిధుల్లో 50శాతం నిధులు నాలాల విస్తరణ, ఆక్రమణల తొలగింపు గ్రైడ్‌వాల్స్ నిర్మాణానికి వెచ్చిస్తే వరద నీరు వెళ్లేందుకు మార్గం సుగమమయ్యే అవకాశాలున్నాయి.

ఇంజనీర్లు.. నిర్లక్ష్యం వీడండి

- అక్రమ నల్లాలను నిగ్గు తేల్చాలి
- గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి కావాలి
- సమావేశంలో కమిషనర్ శ్రుతిఓజా

వరంగల్ అర్బన్: ఇంజనీర్లు పని తీరును మార్చుకోవాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తికాకుంటే చర్యలు తప్పవని గ్రేటర్ కమిషనర్ శ్రుతిఓజా హెచ్చరించారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజనీర్లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎస్‌డీఎఫ్, సీడీఎఫ్, జనరల్ ఫండ్, ఇతర స్కీంల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు, టెండర్లు, అగ్రిమెంట్లు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఒప్పందం మేరకు నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లపై ఉందన్నారు. సకాలంలో పూర్తికాకపోతే తనకు నివేదిక సమర్పించాలని కోరారు. ప్రతివారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. లేఔట్ స్థలాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వొద్దని అన్నారు. అక్రమ నల్లా కనెక్షన్ల నిగ్గు తేల్చాలని సూచించారు. కమర్షియల్ అక్రమ నల్లాలకు భారీగా జరిమానాలు విధించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎస్‌ఈ భిక్షపతి, ఈఈలు లింగమూర్తి, జైపాల్, డీఈలు రవికుమార్, సంజయ్‌కుమార్, సంతోష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చెరువే..

అటకెక్కిన నాలాల విస్తరణ

- ఏటా వర్షాకాలంలో నగరం అతలాకుతలం
- చిరు జల్లులకే చెరువులుగా మారుతున్న కాలనీలు
- అరకొర పనులతో కష్టాలు పునరావృతం
- నేతల ఒత్తిళ్లతో పూర్తికాని ఆక్రమణల తొలగింపు

వరంగల్: వర్షాకాలంలో వరద ముప్పును నివారించేందుకు చేపట్టిన నాలాల విస్తరణ పనులు అటకెక్కాయి. గత ఏడాది కుండపోత వర్షాలతో నగరం అతలాకుతలమైంది. దీంతో అధికారులు నాలాల అక్రమణల తొలగింపు పనులను పకడ్బందీగా చేపట్టారు. అయితే ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం గ్రేటర్ అధికారులు చేసిన ప్రతిపాదనలు కొందరు బడా నేతల ఒత్తిళ్లతో బుట్టదాఖలవుతున్నాయి. దీంతో నాలాలు విస్తరణకు నోచుకోక కాలనీలు నీట మునుగుతుండడంతో ప్రజలకు అవస్థలు తప్పడంలేదు.

తొలగింపు ప్రశ్నార్థకం

నగరంలో వరద ప్రవాహానికి ఆటంకం లేకుండా నాలాల ఆక్రమణలను తొలగించాలని గ్రేటర్ అధికారులు.. జిల్లా ఉన్నతాధికారులకు, పాలకులకు ప్రతి ఏడాది నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం నాలాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డు, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్, 'కుడా' అధికారుల మధ్య అమన్వయం లేకపోవడంతో పనులు సాగడం లేదు.



ఎస్ఆర్‌నగర్‌లో అస్తవ్యస్తంగా నాలా నిర్మాణం

కబ్జాకు గురైన చెరువుల ఫీడర్ చానళ్లు...

కాకతీయులు ముందు చూపుతో గొలుసు కట్టు చెరువులు నిర్మించారు. నగర శివారులోని కట్టమల్లన్న చెరువు మత్తడి పడితే రామసముద్రం(ఎస్ఆర్‌నగర్), చిన్నవడ్డేపల్లి, కోట చెరువు, మీదుగా నాగారం చెరువులోకి వరద నీరు వెళ్లేది. నగరం విస్తరించడంతో ఈ ఫీడర్ చానళ్లు క్రమేపీ నాలాలుగా మారి ఆక్రమణలకు గురయ్యాయి. ఈ నాలాలకు అడ్డంగా ఇళ్లు నిర్మించడంతో వర్షపు నీరు ఎటూ వెళ్లక ఆ ప్రాంతాలను ముంచేస్తున్నాయి. ముఖ్యంగా ఎస్ఆర్‌నగర్, గరీబ్‌నగర్, మధురానగర్, లక్ష్మీగణపతి కాలనీ, ఎంహెచ్‌నగర్, వీవర్స్‌కాలనీ, దేశాయిపేట, యాదవనగర్‌లోని లోతట్టు ప్రాంతాలు వర్షాలు పడితే చాలు నీటికుంటలుగా తయారవుతున్నాయి.

ఆది నుంచి అడ్డంకులే...

గత ఏడాది నగరంలో నాలాల ఆక్రమణల తొలగింపునకు అడ్డంకులు ఎదురయ్యాయి. కలెక్టర్, కమిషనర్, మేయర్‌ల స్వీయ పర్యవేక్షణలో తొలగింపు పనులు కొనసాగాయి. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ ఒత్తిళ్లతో పనులు నెమ్మదించాయి. ముఖ్యంగా భద్రకాళి, బొందివాగు, నయీంనగర్ నాలాల ఆక్రమణలను అధికారులు తొలగించారు. మరికొన్ని ప్రాంతాల్లో ఆక్రమణల జోలికి వెళ్లకపోవడంతో సమస్య అపరిష్కృతగానే ఉంటోంది.



అలంకార్ వద్ద టింబర్ డిపో వెనుక విస్తరణకు నోచుకోని నాలా

ఎస్ఆర్‌నగర్ నాలా కబ్జా..

నగరంలోని 12వ డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్ మీదుగా చిన్నవడ్డేపల్లి చెరువు వరకు ఉన్న నాలా పూర్తిగా ఆక్రమణలకు గురైంది. ఎస్ఆర్‌నగర్‌లో నాలా నిర్మించిన అధికారులు వివేకానందకాలనీలో ఆక్రమణలతో పూర్తి చేయలేకపోయారు. మళ్లీ చెరువులోకి వెళ్లేందుకు ప్రధాన రహదారి వద్ద నాలాకు గ్రైడ్‌వాల్స్ నిర్మించి చేతులెత్తేశారు. దీంతో ఒక గంట పాటు వర్షం పడిదంటే ఎస్ఆర్‌నగర్, వివేకానందకాలనీ, లక్ష్మీగణపతికాలనీ, మధురానగర్ కాలనీలు మునిగిపోతున్నాయి.

'గుడిమల్ల'కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు


రవికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

హన్మకొండ అర్బన్: రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన గుడిమల్ల రవికుమార్‌ను ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలపారు. ఆయన వెంట కార్పొరేటర్ బొడ డిన్న, నాయకులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

న్యూశాయంపేట: పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని '1104 యూనియన్' రాష్ట్ర అధ్యక్షుడు పద్మారెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ నక్కలగుట్టలోని సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థల పరిరక్షణతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాయిబాబా, జనార్దన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక


ఎ.సుష్మ


వై.తేజ


వై.అజయ్

ఐనవోలు(వర్ధన్నపేట): ఐనవోలు మండలంలోని నందనం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూడో సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం నాగకుమారి తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో కరీమాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్ బాల బాలికల జిల్లాస్థాయి జూడో చాంపియన్‌షిప్ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. వై.అజయ్ 55 కేజీల విభాగంలో ప్రథమ స్థానం, ఎ.సుష్మ 48 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం, వై.తేజ 45 కేజీల విభాగంలో తృతీయ స్థానం సాధించారు. వీరు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులు, పీఈటీ వీరస్వామిని శనివారం నందనం ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ తిరుపతి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తిరుపతి యాదమ్మ, హెచ్ఎం నాగకుమారి అభినందించారు.

'పట్టణీకరణ సమస్యలు - సవాళ్లు' పుస్తక ఆవిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ సాయన్న

కేయూ క్యాంపస్: భారతదేశంలో పట్టణీకరణ సమస్యలు సవాళ్లు అనే పుస్తకాన్ని వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న యూనివర్సిటీలో శనివారం ఆవిష్కరించారు. ఇటీవలనే ఈ అంశంపై పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో నిర్వహించిన సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలను పుస్తక రూపకంగా ప్రచురించారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ టీవీ సుజాత కుమారి సంపాదకులు, ఇందులో 30 వ్యాసాలున్నాయి. న్యూఢిల్లీ అవని పబ్లిషర్స్ దీనిని ప్రచురించారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాతకుమారి, ప్రొఫెసర్ నర్సింహారావు, ప్రొఫెసర్ టి.యాదగిరి, ప్రొఫెసర్ టి.రవీందర్‌రెడ్డి, డాక్టర్ ఎన్.హన్మంతరావు, డాక్టర్ షమిత తదితరులు పాల్గొన్నారు.

జర్నల్‌ను ఆవిష్కరించిన వీసీ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో మహిళా అధ్యయన కేంద్రం పరిశోధనా పత్రికను శనివారం కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న శనివారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కేయూ జర్నల్ ఆఫ్ ఉమెన్ స్టడీస్ జర్నల్ 7వ సంచికలో 21 పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. జర్నల్ ఎడిటర్ కేయూ ఉమెన్స్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ షమిత మాట్లాడారు. మహిళా సమస్యలపై పరిశోధకులకు ఈ జర్నల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.


నాయకుడిని పూజిస్తున్న ఆర్యన్ యూత్ సభ్యులు

35 సంవత్సరాలుగా...

కాజీపేట అర్బన్ : శాంతి నగర్‌లోని ఆర్యన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 35 ఏళ్లుగా నిర్విరామంగా వినాయకచవితి వేడుకలను జరుపుకుంటున్నారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడం తమ లక్ష్యమని అసోసియేషన్ అధ్యక్షుడు సాధినేని సుధాకర్, బాధ్యులు కిషోర్, శివ, అమర్, శివాజీ, శ్రీనివాస్, ప్రవీణ్, దయాసాగర్ తెలిపారు.

పేపర్ వినాయకా పాహిమాం..


న్యూశాయంపేటలోని పేపర్ వినాయకుడు

కాజీపేట అర్బన్: మూడేళ్లుగా ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది న్యూశాయంపేటకు చెందిన శ్రీగజానన యూత్ అసోసియేషన్. ఈ సారి సుమారు 92కిలోల కాగితాలను సేకరించి నెలరోజుల పాటు శ్రమంచి ఈ 8అడుగుల ఎత్తుతో వినాయక విగ్రహాన్ని తయారు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చందనాల మనోజ్‌కుమార్ తెలిపారు.

హసన్‌పర్తి: వంగపహాడ్‌లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం



సాహోరె.. బాహుబలి..

హసన్‌పర్తి: నగరంలోని 58వ డివిజన్ వంగపహాడ్‌లో బాహుబలిని పోలిన గణపతి భక్తులకు విశేషంగా ఆకట్టుకుంటోంది. స్థానికులు ఈ వినాయకుడిని ఆసక్తిగా తిలకించారు.

శ్వేతార్క ఆలయంలో..


కాజీపేట శ్వేతార్క ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

కాజీపేట : శ్వేతార్క ఆలయంలో శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జనార్దన్ శ్వేతార్కుడికి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థపకులు ఐనవోలు అనంతమల్లయ్యశర్మసిద్ధాంతి, ఏసీపీ జనార్దన్, సీఐ రమేష్‌కుమార్ ఎస్సైలు భీమేష్, సాం బమూర్తి, రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణశర్మ, పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రారంభిస్తున్న గుడిమల్ల రవికుమార్



జై.. జై..

హన్మకొండ కల్చరల్: నగరంలో వినాయక చవితి వేడుకల అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చారిత్రక వేం స్తంభాల దేవాలయంలో శుక్రవారం ఆలయప్రధాన అర్చ కుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు మ కంఠశర్మ అర్చకులు సందీప్‌శర్మ, ప్రణవ్.. మూలగణపతికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. వరసిద్ధి వినాయకుడిగా మూ వాహనంపై అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రుద్రేశ్వరస్వామికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం విగ్ర దాత శ్రీకుమార్ రెమాండ్స్ షోరూం అధినేత వెనిశెట్టి సుబ్ర హ్మణ్యం నివాసం నుంచి మంగళవాద్యాలు, వేదమంత్రోచ రనలతో ఊరేగింపుగా విగ్రహాన్ని తెచ్చి దేవాలయంలో ప్ర ష్ఠించారు. కలశస్థాపన, మంటపారాధన, నవగ్రహారాధన, అఖండదీపారాధన, శోడషోపచారపూజలు చేశారు. అనంతరం దాత కంజుల మహేష్ సౌజన్యంతో నిత్యహోమం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ గుడిమల్ల రవికుమార్ జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈఓ వద్దిరాజు రాజేందర్‌రావు,

స్మృతివనాన్ని వి

ఖమ్మం ప్రధాన రహదారి
బెస్తం చెరువు వద్ద పనులు

- ప్రహరీ నిర్మించి వదిలేసిన అధికారులు
- ఇప్పటివరకు ఒక్క మొక్క నాటింది లేదు..
- కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి?

నగరంలోని ఆరో డివిజన్ తిమ్మాపూర్‌లోని బెస్తం చెరువు సమీపంలో నిర్మించ తలపెట్టిన స్మృతివనాన్ని అధికారులు పూర్తిగా విస్మరించారు. చనిపోయినవారి పేర్లతో మొక్కలు నాటి హరిత వనంగా తీర్చిదిద్దేందుకు ఈ స్మృతివనాన్ని నిర్మించేందుకు 'కుడా' అధికారులు నిర్ణయించారు. రెండేళ్ల క్రితం పనులు ప్రారంభం కాగా ఇప్పటివరకు ప్రహరీ మినహా ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు.

– కరీమాబాద్

ముఖ్య ఉద్దేశం ఇదీ..

కుటుంబసభ్యులు, బంధువులు ఎవరైనా చనిపోతే.. వారి జ్ఞాపకార్థం ఓ మొక్కను నాటి ఆ మొక్క ఎప్పుడు నాటారో తేదీ వేస్తారు.. ఆ మొక్క ఎదుట చనిపోయిన వారి వివరాలతో కూడిన ఓ శిలాఫలకం ఏర్పాటు చేస్తారు.దాని ముందు ఒక బెంచీ వేసి ఉంచుతారు. ఎవరి పేరుతో మొక్కను నాటుతారో వారి కుటుంబ సభ్యులు నిర్వాహకులకు తగిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

ముందుకు సాగని పనులు

వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి బెస్తం చెరువు సమీపంలో సుమారు రెండేళ్ల క్రితం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఆధ్వర్యంలో స్మృతివనం నిర్మించేందుకు నిర్ణయించారు. ఇందుకోసం సిద్ధిపేటలోని స్మృతి వనాన్ని ఇక్కడి 'కుడా అధికారులు సందర్శించారు. అదే తరహాలో వరంగల్‌లోనూ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. తిమ్మాపూర్

బెస్తం చెరువు వద్ద స్మృతివనం కోసం



హవేలీలోని సర్వే నంబర్ 241లోని వుకు సంబంధించిన మొత్తం 105 ఎకరాల్లో 40 ఎకరాలు స్మృతివనానికి కేటాయిం తయారు చేశారు. ఈమేరకు ప్రతిపాదిత స్థల పొదలు తొలగించి చదును చేశారు. స్థలం హద్దులు ఏర్పాటు చేసి ప్రహరీ నిర్మించారు.

- అలాగే స్మృతివనం ప్రధాన ద్వారం వద్ద



గణేశా..

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- మండపాల్లో సందడే.. సందడి..

గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు గట్టు మహేష్ బాబు, తొనుపునూరి వీరన్న పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు అన్నావజ్జుల సోమశేఖరశర్మ శమంతకోపాఖ్యానం వినిపించారు. నీలారపు ధీరజ బృందంచేసిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. ఉత్సవ సమితి అధ్యక్షులు కృష్ణమాచారి, రుద్రేశ్వర సేవా సమితి గౌరవాధ్యక్షుడు గౌరిశెట్టి శంకరనారాయణ, ప్రధాన కార్యదర్శి గంద్రాతి రాజు పాల్గొన్నారు.

ఉత్తిష్ట గణపతిగా అలంకరణ..

మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉత్తిష్ట గణపతిగా పూలదండలతో అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించారు.వేముల శ్రీనివాస్ అధ్వర్యంలో అన్నదానం జరిగింది. గడ్డం వెంకటయ్య బృందంచే చిందు యక్షగా నప్రదర్శన అలరించింది.



సిద్ధేశ్వరాలయంలో సీపీ పూజలు

కాజీపేట అర్బన్: హన్మకొండ హంటర్‌రోడ్డులోని సిద్ధేశ్వరాలయంలో లక్ష్మీగణపతికి సీపీ సుధీర్ బాబు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీపీకి ఆలయ అర్చకులు సిద్ధేశుని రవికుమార్, మధుకుమార్, సురేష్‌కుమార్ ఘనస్వాగతం పలికారు.

పూజలు చేస్తున్న సీపీ సుధీర్‌బాబు

మయూరంపై ఠీవీగా..

కాజీపేట అర్బన్: కాజీపేటలోని రహమత్ నగర్‌లో నెమలి వాహనంపై వినాయకుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పాక రాజయ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 27వ సారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు పాక ఓంప్రకాష్, వేదప్రకాష్, రాజు పేర్కొన్నారు.



నెమలి వాహనంతో వినాయకుడు

కోటలో కనుల పండువగా వేడుకలు



పెరుకవాడలో చాక్లెట్ల గథనాథుడు

ఖిలా వరంగల్: వరంగల్ 18వ డివిజన్ శివ నగర్ వాసవీ వీధిలో ఆర్యవైశ్యులు అష్టలక్ష్మీ వినాయకుడిని ప్రతిష్ఠించారు. వినాయక ట్రస్ట్ చైర్మన్ సాదుల దామోదర్, వైస్ చైర్మన్ యాద సత్యనారాయణ, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నేశ్వరుడి చుట్టూ అష్టలక్ష్మీ విగ్ర హాలు తిరిగేట్లు ఏర్పాట్లు చేశారు.


పర్ణశాలలో విఘ్నేశ్వరుడు..

వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లోని అండర్ రైల్వేగేట్ భక్త సమాజ్, వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారామచంద్రుడి పర్ణశాల సెట్టింగ్‌ను ఏర్పాటు అందులో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సుమారు రూ.2లక్షలతో 30 రోజులు శ్రమించి పర్ణశాలలో వినాయకుడి తయారు చేసినట్లు అసోసియేసన్ బాధ్యులు తెలిపారు. పెరువాడలో శ్రీగణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాక్లెట్ల వినాయకుడిని తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గుండు మురళి, మణి, శ్రీనివాస్, పుష్పలత, ప్రశాంత్ పాల్గొన్నారు.

సునీల్ థియేటర్‌లో..

స్టేషన్‌రోడ్డులోని సునీల్ థియేటర్‌లో రాజ మహల్‌ను తలపించేలా వినాయక మండపాన్ని రూపొందించి భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. థియేటర్ యజమాని హస్త కళల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొల్లం సంపత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

...స్మరించారు..



...నిర్మించిన ప్రహరీ



సిద్దిపేటలోని స్మృతివనాన్ని సందర్శించిన 'కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి, అధికారులు(ఫైల్)

...బెస్తం చెరు ... సుమారు ... డిజైన్ ...ంలో చెట్ల ... చూటూ ...అందమైన

బొమ్మలతో గోడలు నిర్మించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌చే దీనిని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే సీఎం రావడంలేదని తెలియగానే అప్పటి నుంచి ఇప్పటివరకు స్మృతివనం అభివృద్ధిపై ఎవరూ శ్రద్ధ తీసుకోకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది.

- స్మృతివనానికి సరైన ప్రహరీ లేకపోవడంతో పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి.

మరోవైపు ఇప్పటికే బెస్తం చెరువు స్థలం అన్యాక్రాంతం కాగా స్మృతి వనం కోసం కేటాయించిన భూమి సైతం కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మృతి వనం నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం దృష్టికి తీసుకెళ్తా..



ఖమ్మం రోడ్డులోని బెస్తం చెరువు వద్ద ఏర్పాటు చేయనున్న స్మృతి వనం పనులు ఎందుకు అసంపూర్తిగా నిలిచిపోయాయో తెలియదు. ఈ విషయం గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా, సిద్ధిపేట తరహాలో స్మృతివనం నిర్మించేందుకు కృషి చేస్తా..

– మర్రి యాదవరెడ్డి, 'కుడా' చైర్మన్

మట్టి వినాయకుడినే పూజించాలి

మేయర్ నన్నపునేని నరేందర్



పూజలు చేస్తున్న మేయర్ నరేందర్, కుటుంబసభ్యులు

ఖిలా వరంగల్: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించాలని మేయర్ నన్నపునేని నరేందర్ అన్నారు. శుక్రవారం ఫోర్ట్‌రోడ్డులోని పెరివాడలో మేయర్ నరేందర్ నివాసంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడిని మేయర్ ప్రత్యేకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ మాట్లాడుతూ నగరవాసులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ కుటుంసభ్యులు పాల్గొన్నారు.

'జంగా' ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న జంగా రాఘవరెడ్డి దంపతులు

కాజీపేట: కాజీపేట ప్రధాన రహదారిపై హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి శుక్రవారం కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి దేవాలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ జంగా కుటుంబానికి స్వాగతం పలికి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో గంపా శ్రీలత సంపత్, లక్ష్మణ్ కోలారియా, గంపా సతీష్, శివాజీ, అనగం యాదగిరి, శ్యాంసుందర్, శ్రీదర్, సదానందం, సమ్మయ్య పాల్గొన్నారు.

దాశరథి రచనలతో చైతన్యం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ సాయన్న,తదితరులు

కేయూ క్యాంపస్: దాశరథి తన రచనలతో ప్రజల్లో చైతన్యం నింపారని కేయూ వీసీ సాయన్న అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలో 'అక్షర వాచస్పతి దాశరథి – తెలంగాణ పునర్జీవనం' అనే పుస్తకాన్ని వీసీ సాయన్న ఆవిష్కరించారు. ఇటీవల డాక్టర్ దాశరథిపై కేయూ తెలుగు విభాగం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు పత్రికల సంకలనాన్ని పుస్తకంగా ప్రచురించారు. దీనికి తెలుగు విభాగం అధిపతి డాక్టర్ వేలూరి శ్రీదేవి, సంపాదకులు, 40 పరిశోధన పత్రాలు పొందుపర్చారు. శివసాయి పబ్లికేషన్‌వారు దీనిని ప్రచురించారు. కార్యక్రమంలో డాక్టర్ వేలూరి శ్రీదేవి, ప్రొఫెసర్ ఎం.సారంగపాణి, టి.రవీందర్‌రెడ్డి, డాక్టర్ టీవీ.సుజాత కుమారి, ప్రొఫెసర్ పి.నర్సింహారావు, ప్రొఫెసర్ టి.యాదగిరిరావు పాల్గొన్నారు.

సెంటినరీ బాప్టిస్టు చర్చి నూతన కార్యవర్గం

వరంగల్ చౌరస్తా: వరంగల్ క్రిస్టియన్‌కాలనీలో సెంటినరీ బాప్టిస్టు చర్చి నూతన కార్యవర్గం ఎన్నికలు హోరాహోరీగా శనివారం జరిగాయి. అధ్యక్షుడిగా రాబిన్‌సన్, ఉపాధ్యక్షుడిగా పొలెపాక సుదర్శనం, కార్యదర్శిగా కొల్లూరి జాక్సన్, సహాయ కార్యదర్శిగా సిలువేరు కృపావరం, కోశాధికారిగా పొలపాక మనోహర్, సహాయ కోశాధికారిగా పొలెపాక డేవిడ్, కార్యవర్గ సభ్యులుగా మడిపెల్లి ఫ్రాన్స్ జాషువా, బైరపాక డేవిడ్‌రాజ్, పొలెపాక ఎడ్విన్ ప్రశాంత్‌కుమార్, మేకల భరత్‌కుమార్, యోహాన్, ఇమ్మానియెల్, ఆరోన్ ఎన్నికయ్యారు. రాబిన్‌సన్ మాట్లాడుతూ దేవాలయానికి కొత్తశోభ తీసుకొస్తానని పేర్కొన్నారు. ప్రాంగణంలో సుందరీకరణ పనులను, భక్తులకు కనీస మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

ఎక్స్‌రే మిషన్‌ను ప్రారంభించిన వీసీ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌రే విషన్‌ను వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న శనివారం ప్రారంభించారు. డార్క్ రూంను ఏర్పాటు చేశారు. రూ 3లక్షలు యూజీసీ నిధులు వెచ్చించి మిషన్‌ను కొనుగోలు చేశారు. హెల్త్ సెంటర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ వి.కిషన్, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.రవీందర్‌రెడ్డి, యూజీసీ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎం.సారంగపాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్.దయాచందర్, కేవీఎన్ రావు, మధుకర్, విజయభారతి, పల్లవి, యాదగిరి, బుచ్చయ్య, శ్రీనివాస్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

హసన్‌పర్తి: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు బద్దం వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కుమారస్వామి, మండల అధ్యక్షుడు మేడిశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జావిద్, నర్సింగరావు, నగేష్, అనిల్, భార్గవి, విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యువకులపై దాడి కేసు

కాశిబుగ్గ: వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సమీపంలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులపై ముగ్గురు యువకులు దాడిచేసిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోస్టాఫీస్ వద్ద రోడ్డుపైన ఆటో డ్రైవర్లతో ఓ యువకుడు గొడవపడటాన్ని గమనించిన ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకొని ఇద్దరికీ నచ్చచెప్పి ఆటోవాలాను పంపించి, యువకుడిని తీవ్రంగా మందలించి వదిలివేశారు. అయితే ఆ యువకుడు మరో ఇద్దరు యువకులను తీసుకొచ్చి విధుల్లో ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌పై దాడిచేశారు. దీంతో పోలీసులతో పాటు స్థానికులు, చిరు వ్యాపారులు యువకులను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్లో యువకుల మీద ట్రాఫిక్ ఎస్సై రాత పూర్వకంగా ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు అరెస్టయిన ముగ్గురిలో రాహుల్‌సింగ్, టార్జన్‌ల పేరు చెబుతున్నారు తప్పా మూడో వ్యక్తి పేరు వెల్లడించడంలేదు. విషయం తెలుసుకున్న ఏసీపీ చైతన్యకుమార్ స్టేషన్‌కు వచ్చి పరిస్థితిని సమీక్షించారు.

డిప్యూటీ సీసీఎం తనిఖీలు

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఐఆర్‌టీసీ బృందావన్ రైల్వే క్యాంటీన్‌లో శనివారం దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (సీసీఎం) నర్సింగరావు తనిఖీ చేశారు. ఇటీవల రైల్వే క్యాంటీన్‌ల నిర్వహణ బాధ్యతలను ఐఆర్‌టీసీటీ పరిధిలోకి వచ్చాయి. ఈ మేరకు డిప్యూటీ సీసీఎం నర్సింగరావు సికింద్రాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో కాజీపేటకు చేరుకున్నారు. అనంతరం ఆయన బృందావన్ రైల్వే క్యాంటీన్‌లోకి వెళ్లి పరిసర ప్రాంతాలను, వంట సామగ్రి, శుభ్రతను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు, క్యాంటీన్ నిర్వహణ తీరుపై ఆరా తీశారు. తనిఖీలో కాజీపేట రైల్వే ఏరియా ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, స్టేషన్ మేనేజర్ పి.సుధాకర్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌భైరవా, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్‌పీఎఫ్ సీఐ వీరన్న, ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మిషన్ ఆస్పత్రిలో హరితహారం

హన్మకొండ చౌరస్తా: తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం హన్మకొండలోని మిషన్ ఆస్పత్రి ఆవరణలో హరితహారాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.గోపాల్‌రెడ్డి హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. గౌరవ అతిథిగా హాజరైన మాజీ మంత్రి దాస్యం ప్రణయ్‌భాస్కర్ తనయుడు అభినవ్‌భాస్కర్ మాట్లాడారు. సీహెచ్ సంపత్‌కుమారస్వామి, జి.నిర్మల, జి.ఆనంద్‌యాదవ్, బండారి సునీత, సీహెచ్ రేణుకాదేవీ, టి.రమేష్‌బాబు, కె.సరోజ, వి.సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వేతన పెంపు తీర్మానంపై కార్మిక వర్గాల్లో ఆనందం


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యూనియన్ నాయకులు

వరంగల్ అర్బన్ : జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక వర్గాలు సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మేయర్ నరేందర్, పాలకవర్గానికి , అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుద్దాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొత్త కొండ శ్రీనివాస్, నాయకులు వర్కాల ఆదాం, కొత్తపల్లి సంతోష్ కుమార్, తిలక్, వెంకన్న, రాజమౌళి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలి

గ్రేటర్ వరంగల్ పాలక వర్గం ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, కార్మికుల వేతనాలు పెంపు తీర్మానంపై సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపి మాట నిలబెట్టుకోవాలని టీ.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతిమాదిగ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గ్రేటర్ ప్రధాన కార్యాలయ ఆవరణలో తెలంగాణ మునిసిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడారు. మేయర్ నరేందర్, ఎమ్మెల్యే కొండా సురేఖ, దాస్యం వినయ్ భాస్కర్,డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, కార్పొరేటర్లకు సంఘం కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. సంఘం అధ్యక్షుడు బొట్ల రమేష్, నాయకులు రాజారాపు భాస్కర్, ఏకు సుధాకర్, పుల్ల రమేష్, పుల్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు


మాట్లాడుతున్న సీఐ రామానుజం

ఖిలా వరంగల్: మద్యం తాగి వాహనాన్ని నడిపుతే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ నగర ట్రాఫిక్ సీఐ రామానుజం వాహనదారులను హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డు ఇసుక అడ్డా జంక్షన్ శాంతినగర్‌లోని రాజశ్రీగార్డెన్‌లో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మద్యం తాగి వాహనం నడిపి ఇటీవల పట్టుపడిన 191 మందికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ ఎస్సైలు ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్, యాదగిరిలు మద్యం తాగి వాహనం నడిపితే కలిగే అనార్థాలను వివరించారు.

ఉర్సు హైస్కూల్‌లో చోరీ

కరీమాబాద్: నగరంలోని ఉర్సు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవలే చేతులు కడుక్కోవడానికి ఏర్పాటు చేసిన నల్లాలను ఎత్తుకెల్లినట్లు పేర్కొన్నారు. దొంగిలించిన నల్లాల విలువ రూ.4000 ఉంటుందన్నారు. ఈ విషయమై మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు హెచ్‌ఎం తెలిపారు.

మంత్రి 'ఈటల'ను కలిసిన చాంబర్ ప్రతినిధులు

వరంగల్ సిటీ: వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లో మంత్రి ఈటల రాజేందర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ సోమేష్‌కుమార్‌ను కలిశారు. వరంగల్ మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాల్లో జీఎస్టీతో కలిగే ఇబ్బందులను వారికి వివరించారు. జీఎస్టీ పన్ను విధానంలో వ్యవసాయ ఉత్పత్తులపై భారం పడుతోందని చాంబర్ అధ్యక్షుడు కటకం పెంటయ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అడ్తిదారులు, రైతులు ట్యాక్స్ చెల్లించే స్థితిలో ఉండరని, చెల్లించే అవకాశం కూడా ఉండదని, ఇక రిజిస్టర్డ్ ఫర్మ్ ద్వారా లావాదేవీలు నిర్వహించాలంటే ముందుగానే రెండు మూడు నెలల అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించాల్సి రావడంతో రిజిస్టర్డ్ ఫర్మ్ యజమానులు అవకాశం ఇవ్వడం లేదని ఆయన వివరించారు. కాగా దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చాంబర్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం చాంబర్ ప్రతినిధులు మంత్రి ఈటలను సన్మానించారు. చాంబర్ ప్రతినిధులులు గోరంటల యాదగిరి, దుగ్యాల గోపాలరావు, నాగమల్ల పూర్ణచందర్, కంది రవీందర్‌రెడ్డి, తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, చింతలపెల్లి వీరారావు, గిరబోయిన రాజయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, తోట నర్సింగరావు పాల్గొన్నారు.

మైనార్టీ ఉద్యోగ సంఘాల మద్దతు

ఎంజీఎం: సెప్టెంబర్ ఒకటో తేదీన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సామూహిక సెలవులకు పిలుపునిచ్చిన సీపీఎస్ అసోసియేషన్‌కు మైనార్టీ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాకుబ్‌పాషా మాట్లాడారు. కార్యక్రమంలో విద్యాకర్, అరోన్‌రాజు, విద్యా కిరణ్, అన్నపూర్ణ, సలీం తదితరులు పాల్గొన్నారు.

టీడీఏలో సభ్యత్వం తీసుకోవాలి

కాశిబుగ్గ: తెలంగాణ డయాగ్నొస్టిక్ అసోషియేషన్‌లో ఉమ్మడి జిల్లా, నగర పరిధిలోని ప్రతి ఒక ల్యాబ్ టెక్నీషియన్ విధిగా సభ్యత్వం తీసుకోవాలని అసోషియేషన్ నిర్వాహకుడు సోమ మధుకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఆదివారం) కాశిబుగ్గలో నూతన టీడీఏ అసోషియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బొట్ల సంపత్‌కుమార్ మహేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఎంజీఎం: సెప్టెంబర్ ఒకటో తేదీని చీకటి దినంగా పాటించాలని సీపీఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎంజీఎం ఆస్పత్రిలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటిన చేపట్టే సామూహిక సెలవుతో పాటు ఖిలాఫల్ దివస్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సురేందర్, మురళి, రాజు, సుబ్బారావు, జ్యోతి, సత్యవతి, నాగమణి పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

దేశాయిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ విద్యాస్థాయికి దీటుగా బలోపేతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ, స్టూడెంట్, పేరెంట్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు చదిరం నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. దేశాయిపేటలోని ప్రభుత్వ పాఠశాల, మాసూంఅలీ పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

వెండితెర — తెలుగు / హిందీ / ఇంగ్లిష్



తెలుగు :

వివిపి 2 వెంకట్రామ (వరంగల్–8702444344) 12.00, 3.00, 7.00, 10.00;

లై: లక్ష్మణ్ (వరంగల్ – 989415388) 12.00, 3.00, 6.45, 9.45;

జయజానకీ నాయక : రాధిక (వరంగల్– 0870 6664566) 11.45, 3.00, 7.00, 10.00; అశోక (హన్మ కొండ) 11.00, 2.00, 6.00, 9.00; 10.00;

ఆనందో బ్రహ్మ : జెమినీ మయూరి (వరంగల్– 9346218806), 12.00, 3.00, 7.00, 10.00,

ఫిదా : రామ్(వరంగల్ 9989415388), 11.45, 2.45, 6.45, 10.00; అమృత (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00, భవాని (కాజీపేట) 0870 2576134), 11.00, 2.00, 6.00, 9.00;

నేనే రాజు నేనే మంత్రి : దేవి (వరంగల్ – 0870 2420822), 12.00, 3.00, 7.00, 10.00;జెమిని(వరంగల్–346218806), 12.00, 3.00, 7.00, 10.00, ఏషియన్ విజయ (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00,

గౌతమ్‌నంద : శాంభవి (కాజీపేట –087025761 34),11.00, 2.00, 6.00, 9.00;

ఎలియన్ కొవెనెంట్ : శ్రీనటరాజ్ (వరంగల్ – 9959038699),12.00, 3.00, 7.00, 10.00;

రామకృష్ణ : రామకృష్ణ (వరంగల్) 12.00, 300, 6.30, 9.30;

మెడాక్స్ ఎస్–2 : వివేకం, వివిపి 2, అర్జున్‌రెడ్డి ,జయజానకీ నాయక , ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ, అన్నబెల్లి , లై

ఏషియన్ సినిమాస్ : వివేకం, వివిపి 2, అర్జున్‌రెడ్డి , జయజానకీ నాయక , ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ, టాయ్‌లెట్– ఏక్‌ప్రేమ్‌కథ

మట్టి గణపతికే.. జై

'ఎకో' గణపతికి అపూర్వ స్పందన

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలోని ప్రజలు చాలా మట్టి గణపతికే జై కొట్టారు. ముఖ్యంగా తమ తమ ఇళ్లల్లో ఈసారి మట్టి బొమ్మలనే ప్రతిష్ఠించారు. ఎకో ఫ్రెండ్లీ గణేష్‌కు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు.


గట్ల సురేందర్, నీరజ, ఏటూరునాగారం


ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్నబోయినపల్లి

ఎస్.రమ్య, హంటర్‌రోడ్, హన్మకొండ



సూరం రాజు, దేవన్నపేట, హసన్‌పర్తి మండలం


తోట రజిత సతీశ్‌కుమార్ , రంగశాయిపేట, వరంగల్


కుంటమళ్ల ఈశ్వర్, పవన్‌కుమార్, హన్మకొండ


జి. బాలకృష్ణుడు, వెంకటాపురం, భద్రాచలం

పి.రాజేశ్, నర్సంపేట, వరంగల్ రూరల్


కొండ శ్రీనివాస్, వీవర్స్ కాలనీ, జనగామ



కె.సాయికుమార్, తిరుమలగిరి, రేగొండ


ఆడెపు ప్రసన్న, దేవగిరిపట్నం, ములుగు


కుసుమ రాజేశ్, పెద్దపెండ్యాల


సిరిమళ్ల సాకేత,
మడికొండ, వరంగల్ అర్బన్


దీపక్, కౌశిక్ అండ్ ఫ్రెండ్స్, పోచమ్మమైదాన్, వరంగల్


ఐ. సాత్విక్, కమలాపురం, మంగపేట


వడ్డేపల్లి భాస్కర్‌రావు, పరిమళ కాలనీ, హన్మకొండ


జె.అగస్త్య, విద్యానగర్ కాలనీ,
హన్మకొండ


విష్ణువందర్, గీసుకొండ,
వరంగల్ రూరల్


జనగామ : మట్టి గణపతితో చిన్నారులు


కె.వంశీకృష్ణ,
వడ్డేపల్లి, హన్మకొండ


మౌనిక, సరస్వతినగర్,
గోపాలపురం, హన్మకొండ


మౌనిక,
పాపయ్యపేట్ చమన్, వరంగల్


నిఖిల్,
కాజీపేట, వరంగల్


యు.అశోక్, తొర్రూరు,
మహబూబాబాద్


తాళ్ల రాకేష్, అనంతారం,
మహబూబాబాద్


పవన్‌కుమార్,
కట్కూర్, బచ్చన్నపేట


కొత్తపల్లి విశాల్,
బచ్చన్నపేట, జనగామ


ఎం.ప్రకాశ్, కొత్తపేట,
మహబూబాబాద్


పి.చంద్రశేఖర్, నాంచారి మడూరు,
తొర్రూరు, మహబూబాబాద్


పున్నం తరుణ్, నర్సింహులగూడెం,
నెల్లికుదురు, మహబూబాబాద్

'గుడిమల్ల'కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు


రవికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

హన్మకొండ అర్బన్: రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన గుడిమల్ల రవికుమార్‌ను ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలపారు. ఆయన వెంట కార్పొరేటర్ బొడ డిన్న, నాయకులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

న్యూశాయంపేట: పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని '1104 యూనియన్' రాష్ట్ర అధ్యక్షుడు పద్మారెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ నక్కలగుట్టలోని సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థల పరిరక్షణతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాయిబాబా, జనార్దన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక


ఎ.సుష్మ


వై.తేజ


వై.అజయ్

ఐనవోలు(వర్ధన్నపేట): ఐనవోలు మండలంలోని నందనం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూడో సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం నాగకుమారి తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో కరీమాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్ బాల బాలికల జిల్లాస్థాయి జూడో చాంపియన్‌షిప్ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. వై.అజయ్ 55 కేజీల విభాగంలో ప్రథమ స్థానం, ఎ.సుష్మ 48 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం, వై.తేజ 45 కేజీల విభాగంలో తృతీయ స్థానం సాధించారు. వీరు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులు, పీఈటీ వీరస్వామిని శనివారం నందనం ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ తిరుపతి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తిరుపతి యాదమ్మ, హెచ్‌ఎం నాగకుమారి అభినందించారు.

'పట్టణీకరణ సమస్యలు - సవాళ్లు' పుస్తక ఆవిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ సాయన్న

కేయూ క్యాంపస్: భారతదేశంలో పట్టణీకరణ సమస్యలు సవాళ్లు అనే పుస్తకాన్ని వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న యూనివర్సిటీలో శనివారం ఆవిష్కరించారు. ఇటీవలనే ఈ అంశంపై పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో నిర్వహించిన సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలను పుస్తక రూపకంగా ప్రచురించారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ టీవీ సుజాత కుమారి సంపాదకులు, ఇందులో 30 వ్యాసాలున్నాయి. న్యూఢిల్లీ అవని పబ్లిషర్స్ దీనిని ప్రచురించారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాతకుమారి, ప్రొఫెసర్ నర్సింహారావు, ప్రొఫెసర్ టి.యాదగిరి, ప్రొఫెసర్ టి.రవీందర్‌రెడ్డి, డాక్టర్ ఎన్.హన్మంతరావు, డాక్టర్ షమిత తదితరులు పాల్గొన్నారు.

జర్నల్‌ను ఆవిష్కరించిన వీసీ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో మహిళా అధ్యయన కేంద్రం పరిశోధనా పత్రికను శనివారం కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న శనివారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కేయూ జర్నల్ ఆఫ్ ఉమెన్ స్టడీస్ జర్నల్ 7వ సంచికలో 21 పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. జర్నల్ ఎడిటర్ కేయూ ఉమెన్స్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ షమిత మాట్లాడారు. మహిళా సమస్యలపై పరిశోధకులకు ఈ జర్నల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

35 సంవత్సరాలుగా...


నాయకుడిని పూజిస్తున్న ఆర్యన్ యూత్ సభ్యులు


కాజీపేట అర్బన్ : శాంతి నగర్‌లోని ఆర్యన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 35 ఏళ్లుగా నిర్విరామంగా వినాయకచవితి వేడుకలను జరుపుకుంటున్నారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడం తమ లక్ష్యమని అసోసియేషన్ అధ్యక్షుడు సాధినేని సుధాకర్, బాధ్యులు కిషోర్, శివ, అమర్, శివాజీ, శ్రీనివాస్, ప్రవీణ్, దయాసాగర్ తెలిపారు.

పేపర్ వినాయకా పాహిమాం..


న్యూశాయంపేటలోని పేపర్ వినాయకుడు

కాజీపేట అర్బన్: మూడేళ్లుగా ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది న్యూశాయంపేటకు చెందిన శ్రీగజానన యూత్ అసోసియేషన్. ఈ సారి సుమారు 92కిలోల కాగితాలను సేకరించి నెలరోజుల పాటు శ్రమంచి ఈ 8అడుగుల ఎత్తుతో వినాయక విగ్రహాన్ని తయారు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చందనాల మనోజ్‌కుమార్ తెలిపారు.

హసన్‌పర్తి: వంగపహాడ్‌లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం



సాహోరె.. బాహుబలి..

హసన్‌పర్తి: నగరంలోని 58వ డివిజన్ వంగపహాడ్‌లో బాహుబలిని పోలిన గణపతి భక్తులకు విశేషంగా ఆకట్టుకుంటోంది. స్థానికులు ఈ వినాయకుడిని ఆసక్తిగా తిలకించారు.

శ్వేతార్క ఆలయంలో..


కాజీపేట శ్వేతార్క ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

కాజీపేట : శ్వేతార్క ఆలయంలో శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జనార్దన్ శ్వేతార్కుడికి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థపకులు ఐనవోలు అనంతమల్లయ్యశర్మసిద్ధాంతి, ఏసీపీ జనార్దన్, సీఐ రమేష్‌కుమార్ ఎస్సైలు భీమేష్, సాం బమూర్తి, రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణశర్మ, పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రారంభిస్తున్న గుడిమల్ల రవికుమార్



జై.. జై.. గణేశా..

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- మండపాల్లో సందడే.. సందడి..

హన్మకొండ కల్చరల్: నగరంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శుక్రవారం ఆలయప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు మణికంఠశర్మ అర్చకులు సందీప్‌శర్మ, ప్రణవ్.. మూలగణపతికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. వరసిద్ధి వినాయకుడిగా మూషిక వాహనంపై అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రుద్రేశ్వరస్వామికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం విగ్రహదాత శ్రీకుమార్ రెమాండ్స్ షోరూం అధినేత వెనిశెట్టి సుబ్రహ్మణ్యం నివాసం నుంచి మంగళవాద్యాలు, వేదమంత్రోచ్చారనలతో ఊరేగింపుగా విగ్రహాన్ని తెచ్చి దేవాలయంలో ప్రతిష్ఠించారు. కలశస్థాపన, మంటపారాధన, నవగ్రహారాధన, అఖండదీపారాధన, శోడషోపచారపూజలు చేశారు. అనంతరం దాత కంజుల మహేష్ సౌజన్యంతో నిత్యహోమం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ గుడిమల్ల రవికుమార్ జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈఓ వద్దిరాజు రాజేందర్‌రావు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు గట్టు మహేష్ బాబు, తొనుపునూరి వీరన్న పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు అన్నావజ్ఝల సోమశేఖరశర్మ శమంతకోపాఖ్యానం వినిపించారు. నీలారపు ధీరజ బృందంచేసిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. ఉత్సవ సమితి అధ్యక్షులు కృష్ణమాచారి, రుద్రేశ్వర సేవా సమితి గౌరవాధ్యక్షుడు గౌరిశెట్టి శంకరనారాయణ, ప్రధాన కార్యదర్శి గండ్రాతి రాజు పాల్గొన్నారు.

ఉత్తిష్ట గణపతిగా అలంకరణ..

మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉత్తిష్ట గణపతిగా పూలదండలతో అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించారు.వేముల శ్రీనివాస్ అధ్వర్యంలో అన్నదానం జరిగింది. గడ్డం వెంకటయ్య బృందంచే చిందు యక్షగా నప్రదర్శన అలరించింది.

సిద్ధేశ్వరాలయంలో సీపీ పూజలు


పూజలు చేస్తున్న సీపీ సుధీర్‌బాబు

కాజీపేట అర్బన్: హన్మకొండ హంటర్‌రోడ్డులోని సిద్ధేశ్వరాలయంలో లక్ష్మీగణపతికి సీపీ సుధీర్ బాబు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీపీకి ఆలయ అర్చకులు సిద్ధేశుని రవికుమార్, మధుకుమార్, సురేష్‌కుమార్ ఘనస్వాగతం పలికారు.


మయూరంపై ఠీవీగా..



కాజీపేట అర్బన్: కాజీపేటలోని రహమత్ నగర్‌లో నెమలి వాహనంపై వినాయకుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పాక రాజయ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 27వ సారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు పాక ఓంప్రకాష్, వేదప్రకాష్, రాజు పేర్కొన్నారు.

నెమలి వాహనంతో వినాయకుడు

కోటలో కనుల పండువగా వేడుకలు


పెరుకవాడలో చాక్లెట్ల గథనాథుడు

ఖిలా వరంగల్: వరంగల్ 18వ డివిజన్ శివ నగర్ వాసవీ వీధిలో ఆర్యవైశ్యులు అష్టలక్ష్మీ వినాయకుడిని ప్రతిష్ఠించారు. వినాయక ట్రస్ట్ చైర్మన్ సాదుల దామోదర్, వైస్ చైర్మన్ యాద సత్యనారాయణ, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నేశ్వరుడి చుట్టూ అష్టలక్ష్మీ విగ్రహాలు తిరిగేట్లు ఏర్పాట్లు చేశారు.

పర్ణశాలలో విఘ్నేశ్వరుడు..

వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లోని అండర్ రైల్వేగేట్ భక్త సమాజ్, వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారామచంద్రుడి పర్ణశాల సెట్టింగ్‌ను ఏర్పాటు అందులో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సుమారు రూ.2లక్షలతో 30 రోజులు శ్రమించి పర్ణశాలలో వినాయకుడి తయారు చేసినట్లు అసోసియేసన్ బాధ్యులు తెలిపారు. పెరువాడలో శ్రీగణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాక్లెట్ల వినాయకుడిని తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గుండు మురళి, మణి, శ్రీనివాస్, పుష్పలత, ప్రశాంత్ పాల్గొన్నారు.

సునీల్ థియేటర్‌లో..

స్టేషన్‌రోడ్డులోని సునీల్ థియేటర్‌లో రాజమహల్‌ను తలపించేలా వినాయక మండపాన్ని రూపొందించి భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. థియేటర్ యజమాని హస్తకళల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొల్లం సంపత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మట్టి వినాయకుడినే పూజించాలి

మేయర్ నన్నపునేని నరేందర్


పూజలు చేస్తున్న మేయర్ నరేందర్, కుటుంబసభ్యులు

ఖిలా వరంగల్: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించాలని మేయర్ నన్నపునేని నరేందర్ అన్నారు. శుక్రవారం ఫోర్ట్‌రోడ్డులోని పెరివాడలో మేయర్ నరేందర్ నివాసంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడిని మేయర్ ప్రత్యేకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ మాట్లాడుతూ నగరవాసులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ కుటుంసభ్యులు పాల్గొన్నారు.

'జంగా' ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న జంగా రాఘవరెడ్డి దంపతులు

కాజీపేట: కాజీపేట ప్రధాన రహదారిపై హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి శుక్రవారం కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి దేవాలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ జంగా కుటుంబానికి స్వాగతం పలికి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో గంపా శ్రీలత సంపత్, లక్ష్మణ్ కోలారియా, గంపా సతీష్, శివాజీ, అనగం యాదగిరి, శ్యాంసుందర్, శ్రీదర్, సదానందం, సమ్మయ్య పాల్గొన్నారు.

దాశరథి రచనలతో చైతన్యం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ సాయన్న,తదితరులు

కేయూ క్యాంపస్: దాశరథి తన రచనలతో ప్రజల్లో చైతన్యం నింపారని కేయూ వీసీ సాయన్న అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలో 'అక్షర వాచస్పతి దాశరథి – తెలంగాణ పునర్జీవనం' అనే పుస్తకాన్ని వీసీ సాయన్న ఆవిష్కరించారు. ఇటీవల డాక్టర్ దాశరథిపై కేయూ తెలుగు విభాగం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు పత్రికల సంకలనాన్ని పుస్తకంగా ప్రచురించారు. దీనికి తెలుగు విభాగం అధిపతి డాక్టర్ వేలూరి శ్రీదేవి, సంపాదకులు, 40 పరిశోధన పత్రాలు పొందుపర్చారు. శివసాయి పబ్లికేషన్‌వారు దీనిని ప్రచురించారు. కార్యక్రమంలో డాక్టర్ వేలూరి శ్రీదేవి, ప్రొఫెసర్ ఎం.సారంగపాణి, టి.రవీందర్‌రెడ్డి, డాక్టర్ టీవీ.సుజాత కుమారి, ప్రొఫెసర్ పి.నర్సింహారావు, ప్రొఫెసర్ టి.యాదగిరిరావు పాల్గొన్నారు.

స్మృతివనాన్ని విస్మరించారు..

ఖమ్మం ప్రధాన రహదారి బెస్తం చెరువు వద్ద పనులు

- ప్రహరీ నిర్మించి వదిలేసిన అధికారులు
- ఇప్పటివరకు ఒక్క మొక్క నాటింది లేదు..
- కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి?

నగరంలోని ఆరో డివిజన్ తిమ్మాపూర్‌లోని బెస్తం చెరువు సమీపంలో నిర్మించ తలపెట్టిన స్మృతివనాన్ని అధికారులు పూర్తిగా విస్మరించారు. చనిపోయినవారి పేర్లతో మొక్కలు నాటి హరిత వనంగా తీర్చిదిద్దేందుకు ఈ స్మృతివనాన్ని నిర్మించేందుకు 'కుడా' అధికారులు నిర్ణయించారు. రెండేళ్ల క్రితం పనులు ప్రారంభం కాగా ఇప్పటివరకు ప్రహరీ మినహా ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు.

– కరీమాబాద్

ముఖ్య ఉద్దేశం ఇదీ..

కుటుంబసభ్యులు, బంధువులు ఎవరైనా చనిపోతే.. వారి జ్ఞాపకార్థం ఓ మొక్కను నాటి ఆ మొక్క ఎప్పుడు నాటారో తేదీ వేస్తారు.. ఆ మొక్క ఎదుట చనిపోయిన వారి వివరాలతో కూడిన ఓ శిలాఫలకం ఏర్పాటు చేస్తారు.దాని ముందు ఒక బెంచీ వేసి ఉంచుతారు. ఎవరి పేరుతో మొక్కను నాటుతారో వారి కుటుంబ సభ్యులు నిర్వాహకులకు తగిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

ముందుకు సాగని పనులు

వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి బెస్తం చెరువు సమీపంలో సుమారు రెండేళ్ల క్రితం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఆధ్వర్యంలో స్మృతివనం నిర్మించేందుకు నిర్ణయించారు. ఇందుకోసం సిద్ధిపేటలోని స్మృతి వనాన్ని ఇక్కడి 'కుడా అధికారులు సందర్శించారు. అదే తరహాలో వరంగల్‌లోనూ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. తిమ్మాపూర్

బెస్తం చెరువు వద్ద స్మృతివనం కోసం నిర్మించిన ప్రహరీ



హవేలీలోని సర్వే నంబర్ 241లోని బెస్తం చెరువుకు సంబంధించిన మొత్తం 105 ఎకరాల్లో సుమారు 40 ఎకరాలు స్మృతివనానికి కేటాయించి డిజైన్ తయారు చేశారు. ఈమేరకు ప్రతిపాదిత స్థలంలో చెట్ల పొదలు తొలగించి చదును చేశారు. స్థలం చూటూ హద్దులు ఏర్పాటు చేసి ప్రహరీ నిర్మించారు.

- అలాగే స్మృతివనం ప్రధాన ద్వారం వద్ద అందమైన బొమ్మలతో గోడలు నిర్మించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌చే దీనిని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే సీఎం రావడంలేదని తెలియగానే అప్పటి నుంచి ఇప్పటివరకు స్మృతివనం అభివృద్ధిపై ఎవరూ శ్రద్ధ తీసుకోకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది.
- స్మృతివనానికి సరైన ప్రహరీ లేకపోవడంతో పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి.


సిద్దిపేటలోని స్మృతివనాన్ని సందర్శించిన 'కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి, అధికారులు(ఫైల్)

మరోవైపు ఇప్పటికే బెస్తం చెరువు స్థలం అన్యాక్రాంతం కాగా స్మృతి వనం కోసం కేటాయించిన భూమి సైతం కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మృతి వనం నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం దృష్టికి తీసుకెళ్తా..



ఖమ్మం రోడ్డులోని బెస్తం చెరువు వద్ద ఏర్పాటు చేయనున్న స్మృతి వనం పనులు ఎందుకు అసంపూర్తిగా నిలిచిపోయాయో తెలియదు. ఈ విషయం గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా, సిద్ధిపేట తరహాలో స్మృతివనం నిర్మించేందుకు కృషి చేస్తా..

– మర్రి యాదవరెడ్డి, 'కుడా' చైర్మన్